జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 02 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 86 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799



# సంపాదకీయం

## తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామకాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పుడు, ఆ పార్టీ నేతలు బాగుపడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పుడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పులపాలయ్యింది. లక్షల కోట్లు అప్పులు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదు. సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగండంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రవైటు విద్యారంగం, వైద్యరంగం మాఫియాలా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరించడం లేదు. అటు ఎపి కూడా అప్పుల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంఆ సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణలో కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, గ్రనూట్ మాఫియాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా అభివృద్ధి పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పుడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు. చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదరగొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్చగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్న రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పనకు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పుడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా చూసుకోవాలంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు. లేకుంటే అందరిలాగే ఆయన చరిత్రా మట్టిలో కలుస్తుంది. ఇవన్‌ఈన గమనించి కూడా మేధావి వర్గం మౌనంగా ఉంటోంది. వీటిపై గళం ఎత్తాలి. తెలంగాణ పునర్నిర్మాణం కోసం ముందుకు రావాలి. లేకుంటే మళ్లీ దగపడుతుందని గుర్తించాలి.

## తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్

మూడవపేజీ తరువాయి..

తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు.

తెలంగాణలో విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం జరుగుతోందని, ఇందులో బీజేపీతో పవన్ కళ్యాణ్‌కు లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజలపై గతంలో చేసిన వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యక్తి ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. 'తెలంగాణ కళ్ల దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతాయని చెప్పిన పవన్ కళ్యాణ్, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యానించారు. అలాగే నవనిర్మాణ సభను గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో కాకుండా హైదరాబాద్‌లోనే ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నాయకత్వాన్ని మెప్పించడానికే తెలంగాణలో సభలు పెడుతున్నారా అని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు పవన్ కళ్యాణ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని, అక్కడి సమస్యలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ వంటి కీలక అంశాలపై పోరాడకుండా తెలంగాణలో రాజకీయాలు చేయడం సరైన విధానం కాదన్నారు.

తెలంగాణపై వ్యతిరేక భావజాలంతో వ్యవహరించిన పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు.

## పశ్చమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

మూడవపేజీ తరువాయి..

చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్లు పేర్కొంది. వీటి నుంచి తమ యుద్ధ నౌకలకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. సిరిక్ ద్వీపంలోని టెలికామ్ టవర్స్‌పై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ వెల్లడించింది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యం దాడికి వాడిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకొన్నామని ప్రకటించింది. ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ÷టైర్స్ ప్రతిదాడి చేశారని తెలిపింది. కానీ, ఏ బేస్‌పై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. అయితే అంతకు కొన్ని గంటల ముందు కువైట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దాడులను గుర్తించి యాక్టివేట్ అయినట్లు వార్తలొచ్చాయి. హర్మూజ్‌ను నియంత్రించాలంటే ఇరాన్ ఖేష్మ్ మిసైల్ సిటీని కూడా ధ్వంసం చేయడం అమెరికాకు చాలా ముఖ్యం. ఇక్కడ అండర్‌గ్రౌండ్ సిటీలో యాంటీ షిప్ క్రూజ్ క్షిపణులు ఉన్నాయి. జలసంధిలోని నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కోసం వీటిని వాడతారు. గడా 380, హెచ్‌వై-2 సిల్క్‌వార్మ్‌ను ఇరాన్ ఇక్కడ సిద్ధంగా ఉంచింది. ఇక బాలిస్టిక్ క్షిపణుల్లో 800 కిలోమీటర్ల రేంజ్ ఉన్న ఖియామ్-1, ఖైబర్ షెకన్, ఘద్ర, ఎమాద్ మిసైల్స్‌ను భద్రపర్చింది. వీటితోపాటు వేగంగా దాడి చేసే స్పీడ్‌బోట్స్, తీరప్రాంత క్షిపణి బ్యాటరీలు కూడా ఉన్నాయి.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై అసత్య ప్రచారాలు

మూడవపేజీ తరువాయి..

నిరుద్యోగుల్లో నమ్మకం కలిగించేలా పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదని బుర్రా వెంకటేశం అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం ఎప్పటికీ సాధ్యం కాదని, టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేసేవారు ఎప్పుడూ ఉంటారని అన్నారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి ప్రస్తుతం 3,800 ఉద్యోగ పోస్టుల భర్తీకి అనుమతులు వచ్చాయని చైర్మన్ తెలిపారు. అటవీ శాఖలో 3,093 పోస్టులను భర్తీ చేస్తామన్నారు. సింగిల్ పోస్ట్ ఖాళీలు 25 ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పోస్టుల భర్తీ కోసం ఇకపై క్రమంతప్పకుండా రెగ్యులర్ గా నోటిఫికేషన్లు విడుదల చేస్తామన్నారు. ఇందులో భాగంగా ప్రతి నెల సగటున మూడు నోటిఫికేషన్లు ఇస్తామని, రేపే మూడు కొత్త నోటిఫికేషన్లను విడుదల చేస్తున్నామని ఆయన ప్రకటించారు. ఉద్యోగ నియామక పక్రియ ఏది ప్రారంభించినా, దానిని గరిష్టంగా ఒక ఏడాది లోపే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అలాగే.. ఇకపైనిర్వహించే నియామక పరీక్షలన్నీ పూర్తిగా కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ మోడ్ లోనే జరుగుతాయని తెలిపారు. దీనివల్ల పేపర్ లీకేజీలకు అవకాశం ఉండదని, పరీక్ష పేపర్‌ను ముందే తయారు చేయడం అనేది ఇకపై ఉండదని చెప్పారు. వీలైతే అభ్యర్థులు పరీక్ష రాసిన వెంటనే ఎన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు రాశారో కూడా తెలిసిపోయేలా సాంకేతికతను తీసుకువస్తున్నట్లు హింట్ ఇచ్చారు. ఉద్యోగ నియామకాల్లో మొదట నోటిఫికేషన్, తర్వాత పరీక్ష, ఆపై మెరిట్ లిస్ట్, చివరిగా సెలక్షన్ లిస్ట్ అనే పారదర్శక విధానాన్ని ఖచ్చితంగా పాటిస్తామన్నారు. పరీక్షల్లో ఎలాంటి లోపాలు లేవనే నమ్మకాన్ని అభ్యర్థుల్లో కలిగించడానికే తామంతా పనిచేస్తున్నామని చెప్పారు.

ఇదే సమయంలో ఆయన ఒక ప్రాధాన్యత గల విషయాన్ని గుర్తుచేశారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఉద్యోగం ఇవ్వడం సాధ్యం కాదని, కేవలం 0.1 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. ఉద్యోగం రాని మిగతా వాళ్ళు కమిషన్‌పై దుష్ప్రచారం చేయడం సహజమేనని, అయితే అభ్యర్థులు అలాంటి వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు. మొత్తానికి ÷ఉఖాఅ తీసుకొస్తున్న ఈ మార్పులు నిరుద్యోగుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. ఇకపోతే మీడియాతో మాట్లాడకపోవడం కంటే మాట్లాడటమే మంచిదని భావిస్తున్నాం. అందుకే, ఇకపై 2, 3 నెలలకోసారి మీడియా సమావేశాలు నిర్వహిస్తాం. పరీక్షల విషయానికొస్తే కంప్యూటర్ బేస్డ్ పరీక్షల నిర్వహణెలి ఉత్తమమైంది. ఈ విధానంలో పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నాపత్రం రూపొందించవచ్చు. ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష నిర్వహణ చాలా క్లిష్టమైంది. పరీక్షల నిర్వహణలో అనేక సంస్కరణలు తెస్తున్నాం. టీజీపీఎస్సీ పరీక్షలన్నీ కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించే దిశగా వెళ్తున్నాం. ప్రతి నెలా 2, 3 నోటిఫికేషన్లు ఇస్తాం. ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉంది. ఇంకో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలు ఉన్నాయి. జూన్ 2న మూడు నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. 3,800 పోస్టులకు ఆర్థిక శాఖ నుంచి అనుమతి వచ్చింది. 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయని బుర్రా వెంకటేశం తెలిపారు.

## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు

మూడవపేజీ తరువాయి..

జాబితాలో సీనియర్ న్యాయవాది వి మోహన, ప్రస్తుతం బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, ప్రస్తుత పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు,ప్రస్తుత మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్, జమ్మూకశ్మీర్ హైకోర్టు సీజే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో వి. మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాది. న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబల్, కె.కె.వేణుగోపాల్, పి.చిదంబరం, అరుణ్‌జైట్లీ, అంధ్యార్జునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు. ఈమె చేరికతో సుప్రీం కోర్టులో మహిళా జడ్జిల సంఖ్య 2కు చేరినట్లయింది.



# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం



మూడవపేజీ తరువాయి..

సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.


## బార్‌లో యువకుల మధ్య గొడవ

### యువతని కారుతో ఢీకొని చంపిన దుండగులు

చెన్నై,జూన్1(ప్రజాజ్యోతి): ఓ బార్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన గొడవ 18 ఏళ్ల యువతి ప్రాణం తీసింది. ఈ ఘటన చెన్నై నగరంలో చోటుచేసుకుంది. నిందితులైన బాలమురుగన్ (21), జోశ్వ (19), కిషోర్ కుమార్ (19) లను పోలీసులు అరెస్టు చేశారు. మృతురాలు విల్లుపురం జిల్లాలో నివసిస్తున్న శ్రీలంక శరణార్థి యాన్సీ (18)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విల్లుపూరం జిల్లాలో నివాసం ఉండే యాన్సీ, ఆమె స్నేహితులు చెన్నైలోని ఓ ప్రైవేట్ బార్‌కి వెళ్లారు. అక్కడ యాన్సీ గ్రూప్ డ్యాన్స్ చేస్తుండగా.. అక్కడే ఉన్న మరో పురుషుల బృందం వాగ్వాదం పెట్టుకుంది. చిన్నపాటి గొడవ చిలికి చిలికి పెద్ద ఘర్షణగా మారింది. ఈ క్రమంలోనే బౌన్సర్లు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇరు వర్గాలకు సర్ది చెప్పి బయటకు పంపించారు. ÷ూర్ బయట వెళ్లిన తర్వాత కూడా వారి మధ్య మరోసారి వివాదం చోటుచేసుకుంది. బౌన్సర్లు కూడా మరోసారి రంగంలోకి దిగి రెండు వర్గాలను అక్కడి నుంచి వెళ్లిపోమని కోరారు. దీంతో యాన్సీ, తన స్నేహితురాలితో కలిసి ద్విచక్ర వాహనంపై తన నివాసానికి బయలుదేరింది. మార్గం మధ్యలో వారి బైక్‌ను ప్రత్యర్థులు కారుతో ఢీకొట్టారు.

## రాయదుర్గం భూముల ధరలకు రెక్కలు

మూడవపేజీ తరువాయి..



దీంతో ఐటీ కారిడార్‌లో భూములకు ఉన్న భారీ డిమాండ్ మరోసారి స్పష్టమైంది. తాజాగా టీజీఐఐసీ 5.09 ఎకరాల భూమిని వేలానికి పెట్టగా, ఈ వేలం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. ఐటీ, వాణిజ్య రంగాల విస్తరణతో ఈ ప్రాంతంలో భూముల విలువలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, కేవలం రెండు రోజుల క్రితమే నిర్వహించిన మరో భూముల వేలంలో ఎకరాకు రూ.237 కోట్ల రికార్డు ధర పలికింది. ఆ వేలం ద్వారా టీజీఐఐసీకి రూ.1,490 కోట్ల ఆదాయం లభించింది. ÷ూజా వేలం, గత వేలం కలిపి రెండు విడతల్లో టీజీఐఐసీకి దాదాపు రూ.2,500 కోట్ల ఆదాయం సమకూరింది. రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల కోసం పెట్టుబడిదారులు, సంస్థలు తీవ్ర పోటీ పడుతుండటంతో భూముల ధరలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.

# నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



మూడవపేజీ తరువాయి..

సంగీత్ జంక్షన్, తిరుమలగిరి, బోయిన్ పల్లి వైపు వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోలని ఈ సందర్భంగా సూచించారు. రోడ్లపై పార్కింగ్ చేయరాదని చెప్పారు. వేడుకల్లో ప్రభుత్వ కార్యవర్గంతో పాటు తెలంగాణ నలుమూలల నుంచి ప్రజానీకం పాల్గొంటున్న సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలతో పాటు రద్దీ ఎక్కువగా ఉండటంతో.. ప్రయాణీకులు ఆ రూట్లలో మెట్రో ప్రయాణం ఎంచుకోవడం మేలని పోలీసులు సూచించారు. వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే వారు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వాటర్ బాటిల్ క్యారీ చేయాలని సలహా ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న కేసీఆర్ వారికి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల మీద దశాబ్దాల పాటు సాగిన అణచివేతపై పోరాడి, అనేక అవాంతరాలను అధిగమించి, శాంతియుతమైన పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య యుతంగా కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి పాలనలో తీవ్ర వివక్షకు గురై, దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణను స్వయం పాలనలో ఒక దిక్సూచిలా మార్చుకున్నామని, 'పరిపాలన చేతగాదు' అని విమర్శించిన నోళ్లు మూతపడేలా ప్రగతి పాలనను అందించామని గులాబీ అధినేత గుర్తు చేశారు. నూతన రాష్ట్రంగా ఏర్పాటైన పదేండ్ల కాలంలోనే సకల జనుల సంక్షేమం, సమస్త రంగాల సమగ్ర ప్రగతిని సాధించి, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని కేసీఆర్ వివరించారు.

సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య వైద్యం తదితర సంక్షేమ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు ఎడారిలా మారిన తెలంగాణను.. నేడు కోటి ఎకరాల మాగాణంగా మార్చి, అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఘనత నాటి పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారు.

## టెట్ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదల

మూడవపేజీ తరువాయి..

సిద్ధమవుతున్న అభ్యర్థులు తమ ప్రణాళికలను మరింత మెరుగ్గా రూపొందించుకునే అవకాశం లభించింది. టీఎస్ టెట్ పరీక్ష మొత్తం 150 మార్కులకు నిర్వహిస్తారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులు సాధించాలి. బీసీ అభ్యర్థులు 50 శాతం మార్కులు పొందాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధిస్తే అర్హత పొందుతారు.

**పబ్లిక్ నోటీస్**

భువనగిరి పట్టణ పరిధిలో గల డాక్యుమెంట్ నెం.: 920/2004 గల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది. డాక్యుమెంట్ యజమాని పేరు వై. పృథ్వీ ప్రదీప్ తండ్రి పేరు: వై. శ్రీనివాస్ రావు, చిరునామా: ఇంటి నెం.9-67/120/B, యాప్రాల్, సికింద్రాబాద్, సెల్ నెం. 8977666583. పై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తప్పిపోయి నందున, ఎవరికైనా ఈ డాక్యుమెంట్ లభించిన ట్లయితే దయచేసి పై చిరునామా లేదా ఫోన్ నంబర్‌కు సమాచారం అందించ గలరు.

ఇట్లు,
**వై.పృథ్వీ ప్రదీప్**
డాక్యుమెంట్ యజమాని

**దక్షిణ విద్యుత్ పంపిణీ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
మెట్రో జోన్, మింట్ కాంపౌండ్ :: హైదరాబాద్ - 63

2026-27 సంవత్సరానికి చెందిన స్పెసిఫికేషన్ నెం: eMZ-06(Extn-II) & eMZ-07 (Extn-II) యొక్క ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్
టెండర్ నోటీసు నెం. 06/26-27 (పేపర్ నోటిఫికేషన్)

ఇ-టెండర్ల కోసం అర్హత గల ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానించబడ్డాయి: ఎ) సికింద్రాబాద్ సర్కిల్ జనరల్ కేటగిరీ కింద 11KV సంజీవపురం ఫీడర్ eMZ-06/26-27 (Extn-II) విభజన, బి) హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ జనరల్ కేటగిరీ కింద మోహదీపట్నం బస్ డిపోకు 33 KV సరఫరా విస్తరణ eMZ-07/26-27 (Extn-II) మరిన్ని వివరాల కోసం www.tender.telangana.gov.in మరియు www.tgsouthernpower.org వెబ్‌సైట్‌లను సందర్శించవచ్చు.

సం/-. చీఫ్ ఇంజనీర్, ఆపరేషన్, మెట్రో జోన్, హైదరాబాద్.
DIPR.NO. 3381-PP/CL/ADVT/1/2026-27 తేది: 01.06.2026

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 02 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 86 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ప్రథమ - 16:40:04 వరకు నక్షత్రంజ్యేష్ఠ - 19:09:15 వరకు కరణంకౌలవ - 16:40:04 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 06:18:08 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**ఆమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం**

వాషింగ్టన్,జూన్1(ప్రజాజ్యోతి): శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు

మిగతా1 2లో..

### సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు

**కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల**

న్యూఢిల్లీ,జూన్1(ప్రజాజ్యోతి): సుప్రీం కోర్టులో ఐదుగురు కొత్త న్యాయ మూర్తులను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ

మిగతా 2లో..

## నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు
- ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు
- తెలంగాణ ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్,జూన్1(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నేడు ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వేడుకల్లో భాగంగా పరేడ్ గ్రౌండ్ చుట్టు పక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని మల్కాజ్ గిరి కమిషనరేట్ పోలీసులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మద్యాహ్నం12 గంటల వరకు పరేడ్ గ్రౌండ్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నారు. బేగంపేట,

మిగతా 2లో..



## ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**ఆదివాసీల సొంతింటి కల నెరవేరుస్తున్నాం**

**అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్**

- నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మహా సిఎంకు తెలంగాణ అంటే చిన్నచూపు
- తుమ్మిడిహట్టి గురించి లేఖ రాస్తే స్పందనేదీ
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సీఎం రేవంత్




ఆదిలాబాద్,జూన్1(ప్రజాజ్యోతి): ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదిలాబాద్ ఆదివాసీల సొంతింటి కల నెరవేరాలని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేదలకు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కాగజ్ నగర్‌లో పర్యటించిన సీఎం.. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తండాలు, గూడేల్లో ఉండే అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. గుడిసెలు లేని ఆదిలాబాద్ జిల్లాను నేను చూడాలనుకుంటున్నా. రాష్ట్రంలో

మిగతా 12లో..

## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి



న్యూఢిల్లీ,జూన్1(ప్రజాజ్యోతి): రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్

మిగతా 2లో..

## నదీజలాలపై రాజీలేకుండా చూడాలి

- మనవాటా మనకు దక్కేలా చర్యలు ఉండాలి
- అంతరాష్ట్ర జలాలను డ్యామ్‌ల వారీగా విడుదలకు చర్చించాలి
- వర్షాకాలంలోపు డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలి
- పంట మార్పిడి.. పంటల వైవిధ్యతపై రైతులకు అవగాహనకల్పించాలి
- హైదరాబాద్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి
- తాగు నీటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు తలెత్తవద్దు..
- సమస్యల పరిష్కారంలో కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో సాగాలి
- వర్షాకాల సన్నద్ధత సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూన్1(ప్రజాజ్యోతి): ఎల్‌నినోప్రభావంతో వర్షాభా వపరిస్థితుల ు నెలకొంటాయని వాతావారణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరిజలాల్లోమన వాటా జలాలు దక్కేలాచూడాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు

మిగతా 12లో..

### వర్షాభావంపై రైతులకు అవగాహన

- నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ
- పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి
- దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్ధరణ
- అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు
- వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష
- స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్1(ప్రజాజ్యోతి): వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య,

మిగతా 12లో..

### టెట్ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదల

**జూన్ 16 నుంచి జూన్ 22 వరకు పరీక్షలు**

హైదరాబాద్,జూన్1(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2026 షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ పరీక్షలు జూన్ 16 నుంచి జూన్ 22 వరకు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ 2 గంటల నుంచి 4:30 గంటల వరకు ఉంటుంది. పరీక్షలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. పేపర్-1, పేపర్-2 పరీక్షల తేదీలతో పాటు ఉత్తీర్ణత ప్రమాణాలను కూడా అధికారులు వెల్లడించారు. దీంతో పరీక్షలకు

మిగతా 2లో..

### రాయదుర్గం భూముల ధరలకు రెక్కలు

వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర

హైదరాబాద్,జూన్1(ప్రజాజ్యోతి): రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి ఆకాశాన్ని తాకాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నిర్వహించిన భూముల వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర పలికింది.

మిగతా 2లో..

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై అసత్య ప్రచారాలు

**ఇది ఎప్పుడూ ఉండేదే అన్న ఛైర్మన్ బుర్రా**

**ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదల చేస్తాం**

**ప్రస్తుతం 3,800 ఉద్యోగ పోస్టుల భర్తీకి అనుమతులు**




హైదరాబాద్,జూన్1(ప్రజాజ్యోతి): తెలంగాణలోని నిరుద్యోగ నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం ఒక పెద్ద శుభవార్త చెప్పారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో వేగం పెంచడంతో పాటు, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సరికొత్త మార్పులు తీసుకువస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

మిగతా 2లో..

### తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్

**హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి?**

**తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా**

**బీజేపీ ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్**

**మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట,జూన్1(ప్రజాజ్యోతి): ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన

మిగతా 2లో..



# 4న మక్తల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

## సాగునీటి ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం: మంత్రి వాకిటి శ్రీహరి
## సాగునీటి ప్రాజెక్టులపై 4న చాపర్లో సిఎం, మంత్రులు ఏరియల్ సర్వే

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి): సాగునీటి ప్రాజెక్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో



వైయస్ అంకురార్పణ, ప్రస్తుత రేవంత్ రెడ్డి నిర్మాణాలను రూపుదిద్దడంతో వలస లేబర్ జిల్లాను కోనసీమగా మారుస్తున్నాడని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గ పరిధిలో కృష్ణా,భీమానది మీద రెండు బ్యారేజీల నిర్మాణం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేయడానికి ఈ నెల 4న మక్తల్ కు విచ్చేయున్న సందర్భంగా సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక,ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మక్తల్ గురుకుల పాఠశాల సమీపంలో సీఎం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ నగర్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల ప్రాంగణంలో మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ ప్రియాంక తో పాటు జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్,డిఎస్పి,మున్సిపల్ చైర్ పర్సన్, ఇరిగేషన్ అధికారులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాకు తాగునీరు

అందించేందుకు జూరాల బ్యాక్ వాటర్ నుంచి సాధ్యమవుతుండగా కెసిఆర్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం శ్రీశైలం బ్యాక్ వాటర్ నార్లాపూర్ నుండి ఎగువన మహబూబ్ నగర్,నారాయణపేట్,మక్తల్ నియోజకవర్గాలు వందలాది అడుగుల ఎత్తున అందించే తరుణంలో ఏ చిన్న టెక్నికల్ లోపం పైపుల లీకేజీ వల్ల రోజుల కొద్దీ తాగు నీళ్లకు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈనెల 4వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి బేగంపేట నుండి చాపర్లో బయలుదేరి కోయిల్ సాగర్ ఏరియల్ సర్వే చేసుకొని నర్వ మండలం జంగం రెడ్డిపల్లి దగ్గర ఏర్పాటు చేస్తున్న లిఫ్టు ఏరియల్ సర్వే. మాగనూరు మండలం కృష్ణా నది పరివాహ ప్రాంతంలో కొల్పూరు. కర్ణాటక కొర్తికొండ, కృష్ణ మండలం భీమా నది సంగమం సూగూర్ లింగంపల్లి,రోడ్ కం బ్యారేజీలను ఏరియల్



సర్వే చేసుకొని మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ఏర్పాటుచేసిన హెలిపాడ్ దగ్గరికి చేరుకొని ఫోటో ఎగ్జిబిషన్ చూసుకొని నారాయణ పేట్ కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ లిఫ్టులకు సంబంధించి అధికారులతో రివ్యూ మీటింగ్ చేసుకొని అనంతరం విఐపి చాపర్లో జూరాల బయలుదేరుతారు. ఆయన వివరించారు. ఈ రెండేళ్లలో ఈ పనులను పూర్తయితే మక్తల్ నియోజకవర్గంలో దాదాపు 8 టీఎంసీల నీటితో దాదాపు లక్షలాది ఎకరాల సాగుబడిలోకి వస్తాయని. తాగునీటి సమస్య కూడా తీరుతుందన్నారు. దాంతోపాటు కృష్ణ నదిపై కట్టిన ప్రాజెక్టుల వల్ల బ్యాక్ వాటర్ లో నీట మునిగిపోయిన అంకెన్ పల్లి,అనుగొండ,దాదనపల్లి, పారేవుల, గడ్డంపల్లి, భూత్పూర్, నేరేడుగం, ఉజ్జల్లి ముంపు గురైన గ్రామాల ఆదుకునేందుకు వారికి పునరావసం చేసేందుకు నష్టపరిహారం అందించాలని ఈ ప్రాంత ఎమ్మెల్యే మంత్రిగా ఇప్పటికే సీఎం ప్రత్యేక దృష్టికి తీసుకెళ్లానని బాధిత నిర్వాసితులకు న్యాయం చేయాలని వారికి నష్టపరిహారం ఇస్తూ ఎగువ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వాగులపై వంతెల నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో ఆ గ్రామల ప్రజలు జాతీయ పతాకాన్ని చేతబట్టి చాపర్లో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులకు స్వాగతం పలకాలని,మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు. ప్రాజెక్టు అధికారులు రెవెన్యూ సిబ్బంది. పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

## అమరవీరుల త్యాగాలను ఎవరు కూడా మరవవద్దు:ఉద్యమకారులు జి.నీలప్ప

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి): నేటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని నారాయణపేట క్రాస్ రోడ్ వద్ద శ్రీ సాయి రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, తెలంగాణ ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించే విధంగా ఈసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇట్టి కార్యక్ర







మానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి హాజరుకానున్నట్లు తెలిపారు. ఎందరో విద్యార్థుల,మహనీయుల ప్రాణ త్యాగాలతో ఏర్పడినదే తెలంగాణ రాష్ట్రం కాబట్టి జూన్ రెండవ తేదీన ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు అమరవీరులకు నివాళులర్పించి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని జి. నీలప్ప ముదిరాజ్ అన్నారు. అందులో భాగంగానే రేపు నారం పేట్ క్రాస్ రోడ్ లో నిర్వహించే జాతీయ జెండా ఆవిష్కరణలో ప్రతి ఒక్కరూ పాల్గొని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు జి. నీలప్ప ముదిరాజ్, కర్రెం కృష్ణ, నాగిరెడ్డి, అవినాష్,అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# భావి తరానికి పర్యావరణ పరిరక్షణే గొప్ప కానుక: అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్య నాయక్

వనపర్తి ప్రతినిధి, జూన్ 1 (ప్రజాజ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేడు మనం చేసే పర్యావరణ పరిరక్షణే భావి తరాలకు ఇచ్చే గొప్ప




కానుక అని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్య నాయక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 12 వరకు నిర్వహించనున్న పర్యావరణ వారోత్సవాలను సోమవారం పట్టణంలోని ఇకో పార్కులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్‌కు వచ్చే ప్రజలకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పార్కులో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించాలని సూచించారు. అనంతరం కార్మికులు పార్కులోని ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. జూన్ 12 వరకు కొనసాగే వారోత్సవాల్లో భాగంగా జూన్ 3న సైకిల్ ర్యాలీ, వాకథాన్, 4న విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 5న విస్తృత మొక్కల నాటకం, 6న ప్రకృతి చర్యలు, 8న వనదర్శిని–ఇకో పార్క్ దర్శనం, 9న కమ్యూనిటీ ఇకో యాక్టివిటీలు, 10న గ్రామస్థాయిలో మొక్కల నాటకం, 11న జూ పార్క్, అటవీ సందర్శన, 12న ముగింపు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఓ ఉమాదేవి, అటవీ శాఖ అధికారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## నారాయణపేట జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
## అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి:జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా






జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు నారాయణ పేట జిల్లా పోలీసులు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఈరోజు నారాయణ పేట జిల్లా కేంద్రంలో మరియు మక్తల్ బస్టాండ్ రైల్వే స్టేషన్ ముఖ్య ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ బృందం, పోలీసు జాగిలాల సహాయంతో సమగ్ర తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, బస్టాండ్, ప్రధాన చౌరస్తా, జనసమ్మర్ధం అధికంగా ఉండే ప్రాంతాలు మరియు ఇతర ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పేలుడు పదార్థాలు లేదా ఇతర అనుమానాస్పద వస్తువులు ఉన్నాయా అనే కోణంలో ప్రతి ప్రాంతాన్ని ప్రత్యేక పరికరాలతో తనిఖీ చేశారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా,సురక్షితంగా జరిగేలా జిల్లా పోలీసు శాఖ అన్ని అవసరమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు లేదా వాహనాలు కనిపించినట్లయితే వాటిని తాకకుండా వెంటనే సమీప పోలీసు అధికారులకు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే ప్రజలు వదంతులను నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని కోరారు. ప్రజల సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అందరూ సంతోషంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నో..

**- జూన్ 30 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్పీ సునీతారెడ్డి**

వనపర్తి, జూన్ 1 (ప్రజాజ్యోతి): జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సాధారణ జీవనానికి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టేందుకు జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునీతారెడ్డి తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ.. పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు



అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. 30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి మినహాయింపులు లేకుండా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా సంబంధిత పోలీసు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసి అనుమతి పొందాలని సూచించారు. ప్రజల సహకారంతోనే జిల్లాలో శాంతిభద్రతలు కొనసాగుతాయని, పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# జీవితాంతం గుర్తుంచుకుంటాం.. ఓటేసి రుణం తీర్చుకుంటాం

## – ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల భావోద్వేగ స్పందన
## – కడుకుంట్లలో 22 ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జూన్ 1 (ప్రజాజ్యోతి): వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల



గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై 22 మంది లబ్ధిదారుల ఇళ్లలో గృహప్రవేశాల్లో పాల్గొని వారికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు భావోద్వేగానికి లోనై తమ కష్టాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక పూరి గుడిసెలు, మట్టి మిద్దెలు, రేకుల షెడ్లలో నివసిస్తూ వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. పిల్లలు తడవకుండా కవర్లు కప్పి కాపాడిన రోజులు ఇప్పటికీ గుర్తున్నాయని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత



తమకు ఇళ్లు వస్తాయని ఆశించినప్పటికీ, గత పదేళ్లలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూసినా ఫలితం లేకపోయిందని వాపోయారు. అనేక హామీలు ఇచ్చిన నాయకులు ప్రజల ఆశలను నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కడుకుంట్ల గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అందులో 36 ఇళ్ల నిర్మాణం పూర్తైందని తెలిపారు. మిగిలిన 14 ఇళ్ల నిర్మాణాల కోసం ఎమ్మెల్యే మేఘారెడ్డి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఒక్క నిరుపేద కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. వచ్చే ఏడాది నాటికి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవికిరణ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మాక్షి శివ ముక్తిధామ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, కుడా చైర్మన్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 01, (ప్రజా జ్యోతి) :** జీవనోపాధి కోసం వరంగల్ మహానగరానికి వలస వచ్చి కిరాయి ఇళ్లలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయిన సమయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ సమస్యను అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనితారెడ్డి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్కు వివరించారు.

దీంతో సోమవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా అధికారులతో కలిసి పద్మాక్షి శివ ముక్తిధామ్‌ను పరిశీలించారు.

నిరుపేదలు, వలస కార్మిక కుటుంబాలు తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పుల్లూరి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, సామాజిక సేవావేత్త అనితారెడ్డి, పలువురు స్వచ్ఛంద సేవకులు పాల్గొని తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి మానవతా దృక్పథంతో స్పందిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ప్రతిపాదిత వసతులు అందుబాటులోకి వస్తే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరట లభించడంతో పాటు తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించే అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేరాలకు దూరంగా ఉండాలి.. సత్ప్రవర్తనతో జీవించాలి

**– రౌడీ షీటర్లకు హసన్‌పర్తి సీఐ కౌన్సిలింగ్**



**హసన్‌పర్తి, జూన్ 1(ప్రజాజ్యోతి) :** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రౌడీ షీటర్లలో ప్రవర్తనా మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. సీఐ ఎ.మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 18 మంది రౌడీ షీటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పదేళ్లపాటు ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కనబరిస్తే రౌడీ షీట్ తొలగించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రౌడీ షీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు వివరించారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడుపుతూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకుని పిల్లల విద్యాభ్యాసానికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశానికి హాజరైన రౌడీ షీటర్లు భవిష్యత్తులో సత్ప్రవర్తనతో ఉంటామని, నేరాలకు దూరంగా జీవిస్తామని పోలీసులకు హామీ ఇచ్చారు.

## రాష్ట్ర ప్రజలందరికీ జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**– మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట జూన్ 1 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం భాగస్వాములైన ఉద్యమకారులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నవతరం, యువతరానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో గ్రామాల్లో, పట్టణాల్లో, మున్సిపాలిటీ పరిధిలో, తెలంగాణ అమరవీరుల త్యాగాల నుస్మరించుకుంటూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని మరింత బలంగా చాటుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేయాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, ఉద్యమ కారులకు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## సోదా రామకృష్ణ పరామర్శ



**పరకాల, జూన్ 01, (ప్రజా జ్యోతి):** నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ పర్నేం మల్లారెడ్డి అత్త యశోద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా యశోద చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నాయకుడు జెమిని తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

**– రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా కొనుగోళ్లు చేపట్టాలి**
**– ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు, ట్రక్ షీట్, ఓపీఎంఎస్ నమోదులను పరిశీలించిన కలెక్టర్**
**– ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సోమవారం, జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల, నవాబుపేట, వడ్డిచర్ల గ్రామ పంచాయతీల పరిధిలో గల ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు ఎన్ని లారీలు, ట్రాక్టర్లు ధాన్యం తరలించాయి, ఏ సమయంలో ఏ మిల్లుకు పంపించారు. ట్రక్ షీట్‌లో వివరాలు సక్రమంగా నమోదు చేశారా? అనే అంశాలపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎన్ని ఓపీఎంఎస్ ఎంట్రీలు పూర్తి చేశారో కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎన్ని లారీలు, ట్రాక్టర్లు పంపించారో స్పష్టమైన రికార్డులు నిర్వహించాలని సూచించారు. ప్రతి మిల్లుకు ఏ సమయానికి వాహనాలు బయలుదేరాయో, ఇప్పటివరకు మొత్తం ఎన్ని లారీలు, డీసీఎంలు, ట్రాక్టర్లు వెళ్లాయో, ట్రక్ షీట్‌లో నమోదు చేసిన వివరాలు సరిపోలేలా చూడాలని తెలిపారు. కేంద్రాల్లో ప్రస్తుతం ఎన్ని కళ్లాల్లో ధాన్యం నిల్వలో ఉందో, ఎన్ని వాహనాల ఎంట్రీలు నమోదయ్యాయో కూడా నిరంతరం నవీకరణ చేయాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ధాన్యం నిల్వలు, కాంటా పూర్తయిన తర్వాత మిగిలి ఉన్న ధాన్యం బస్తాల వివరాలు, రిజిస్టర్ నిర్వహణ, తదితర అంశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం రవాణా ఆలస్యం కాకుండా ట్రక్కులు, డీసీఎంలు, ట్రాక్టర్ల ద్వారా వేగంగా తరలించాలని, లక్ష్యంగా నిర్ణయించిన రవాణా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం నిల్వ కాకుండా కేంద్రాల నిర్వహణ సమర్థంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్, రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా కొనుగోలు కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతమైన చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## ఐటిడిఏ ఏటూరు నాగారంలో 29 శాఖలు పునరుద్ధరణ చేయాలి

**– నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అంగన్వాడీ పదోన్నతి బదిలీలను వెంటనే రద్దు చేయాలి**

**– వనవాసి కళ్యాణ పరిషత్**



**ఏటూరు నాగారం జూన్ 01 ప్రజా జ్యోతి :** ఐటీడీఏ ఏజెన్సీ పరిధిలో ఉన్న 29 శాఖలను వెంటనే పునరుద్ధరించాలని. ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అంగన్వాడి పదోన్నతి బదిలీలను వెంటనే రద్దు చేయాలని వనవాసి కళ్యాణ్ పరిషత్ ములుగు జిల్లా కార్యదర్శి డా సంతోష్ కుమార్ మైపతి ప్రాజెక్టు అధికారి కీ వినతి పత్రం అందించడమీ జరిగింది. వినతి పత్రం తో పాటు జాతీయ స్ టీ కమిషన్ నివేదిక కూడా సబ్మిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన నుండి 2014నుండి నేటి వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న 13 మండలాలకు ఐటిడిఏ ద్వారా 29 శాఖల సేవలు అందించడం లేదు అని జాతీయ ఎస్ టీ కమిషన్ కీ పిర్యాదు చేయడం జరిగింది, అన్నారు. జాతీయ కమిషన్ వెంటనే స్పందించి జి ఓ యంస్ 57 సింగిల్ లైన్ ఆడినిస్ట్రేషన్, అమలు చేయాలని అన్ని లైన్ డిపార్ట్మెంటులు గిరిజన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలీ అని కోరడం జరిగింది అన్నారు. ఐటిడిఏ ద్వారా, వ్యవసాయ శాఖ, పశు శాఖ, పీ ర్, ఎక్సైజ్, ఫిషరీస్, కో ఆపరేటివ్ మొదలకు శాఖలు పునరుద్దరణ చేయాలి అని కోరడం జరిగింది. గిరిజన సంక్షేమ కోరకు కేంద్ర ప్రభుత్వం పి ఎం జన్మన్, దర్తి అవజ్ అబ యోజన లాంటి కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం పథకాలు గిరిజన ప్రాంతం లో అభివృద్ధి కోసం గిరిజన సంక్షేమ శాఖ పథకాలు అమలు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా గిరిజనుల విద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ పథకాలు అమలు రూల్ ఆఫ్ రిజర్వేషన్ గిరిజనులకు అందించాలని కోరడం జరిగింది. అదే విధంగా ప్రకృతి విపత్తుల హెచ్చరిక కేంద్రం ఏర్పాటు చేయాలి అని, ప్రతి గిరిజన గూడెం లో అటవీ ఉమ్మడి భూములను రక్షణ కోరకు వి స్ స్, వనసంరక్షణ కమిటీ లు ఏర్పాటు చేయాలి అని కోరడం జరిగింది , అంగన్వాడీ ట్రాన్స్ఫర్, ప్రమోషన్ లు రద్దు చేసి మళ్ళీ జరపాలి అని కోరడం జరిగింది. తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు వనవాసి కళ్యాణ పరిషత్ పని చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో కే.శ్రీధర్, ప్రశాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వివేక్ ఎంపీ వంశీకృష్ణ





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 01 (ప్రజా జ్యోతి) :** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా సోమవారం రోజు మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ కాళేశ్వరంలో పర్యటించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సరస్వతి నది తీరంలో పుణ్యస్నానం ఆచరించి గోదావరి మాతకు చీర, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకోగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అంతరం పార్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు, ఆర్జేసీ ఎం.రామకృష్ణారావు, ఈవో ఎస్. మహేష్, ఆలయ చైర్మన్ మోహన్ శర్మ మరియు ధర్మకర్తలు ఆధ్వర్యంలో స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

### ఇటు సమీక్షలు అటు క్షేత్ర పర్యటనలు

# రైతుల కోసం కలెక్టర్ నిరంతర కృషి

**– రైతు కష్టానికి భరోసా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**
**– కొనుగోలు కేంద్రాల నుంచి సమీక్షల వరకు కలెక్టర్ క్రియాశీల పర్యవేక్షణ – ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి**
**– కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటవెంటనే గోదాములు, మిల్లులకు తరలించాలి – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రతిరోజూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం కొనుగోళ్లు, రవాణా, మిల్లులకు తరలింపు, సమస్యలపై ఆరా తీస్తున్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిస్తున్నారు. మరోవైపు జిల్లాలోని వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శిస్తూ, రైతులతో మాట్లాడుతున్నారు. కాంటా ప్రక్రియ, తేమ శాతం పరీక్షలు, రికార్డుల నిర్వహణ, ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లను పరిశీలిస్తూ, కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యం బస్తాలు కేంద్రాల్లో ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా వెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన చోట అదనపు వాహనాలు, హమాలీలను అందుబాటులో ఉంచి కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 27879 రైతుల వద్ద నుంచి 173128.670 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో ఇప్పటికే 163996.240 మెట్రిక్ టన్నులను మిల్లులకు తరలించడం జరిగిందని, 26305 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 315 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 138240.560 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయడం జరిగిందని, మొత్తం 572 మంది హమాలీలు ఉన్నారన్నారు. ప్రతి మిల్లు, కేంద్రం వారీగా కొనుగోలు వివరాలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, అలాగే మిల్లుల వద్ద ఎంత అన్లోడింగ్ పెండింగ్ ఉంది అని క్షుణ్ణంగా సమీక్షించారు. ధాన్యం రవాణా, నిల్వ, లోడింగ్, అన్లోడింగ్, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎటువంటి ఆలస్యం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 234 లారీలు, 66 డీసీఎంలు, 307 ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గోదాములు, రైస్ మిల్లుల వద్ద నిలిచిపోయిన లారీలను వెంటనే అన్‌లోడ్ చేసి, తిరిగి కొనుగోలు కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాలకుర్తి, వెంకిర్యాల, బచ్చన్నపేట, కొడకండ్లలో గల పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముగింపు దశకు చేరుకున్నందున, రవాణా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షించి, ధాన్యం తరలింపులో ఎటువంటి అంతరాయం లేకుండా మిల్లులకు, గోదాములకు పంపించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మిల్లులకు వచ్చే ధాన్యాన్ని మరింత మంది హమాలీలను పెట్టుకొని, త్వరగా దిగుమతి అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్‌డీవో నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతీరామ్, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల చెల్లింపుపై నిరసన చేపట్టిన బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్



**నర్సంపేట జూన్ 1 (ప్రజాజ్యోతి) :** నర్సంపేటలో బిఆర్ ఎస్ మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు మాజీ సర్పంచుల బకాయిల చెల్లింపుల కోసం చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఖండించిన బీఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొడారీ రవి, మాజీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, బానోతు దసురు నాయక్,గోలి శ్రీనివాస్‌రెడ్డి, గోడిశాల రాంబాబు తదితరులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. వారిని బెషరతుగా విడుదల చేయాలి, మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మండల అగ్రికల్చర్ ఆఫీసర్‌ను సన్మానించిన సర్పంచ్



**బచ్చన్నపేట జూన్ 01 ప్రజాజ్యోతి :** బచ్చన్నపేట మండలానికి కొత్తగా వచ్చిన బచ్చన్నపేట అగ్రికల్చర్ ఆఫీసర్ శరత్ చంద్ర మరియు బచ్చన్నపేట ఏఈఓ రాజేష్ లు సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, వార్డు మెంబర్ కర్రే ప్రశాంత్, దేవరకొండ రమేష్, ఆల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్ ఇసంపెల్లి జోనా



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 01, (ప్రజా జ్యోతి) :** ఇటీవల జరిగిన బదిలీల్లో హన్మకొండ మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తూ జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ అయిన ఇసంపెల్లి జోనా సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్‌ను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇసంపెల్లి జోనాకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. నగరాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి ఐటిడిఏ పీవోను కలిసిన పల్లా బుచ్చయ్య




**కన్నాయిగూడెం, మే 01 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా బీజేపీ నాయకుడు, మాజీ ఎంపీపీ ఏటూరునాగారం, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య గారు ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి ఏజెన్సీ ప్రాంత గ్రామాల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలో రైతులు యాసంగి పంటను పండించి వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి ఎదురుచూస్తున్నారని, కొనుగోలు ప్రక్రియలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రైతుల వడ్లను సకాలంలో కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కోరారు.. కన్నాయిగూడెం మండల కేంద్రంలో సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన పశువైద్య దవాఖాన భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని కూలిపోయే ప్రమాదంలో ఉందని వివరించారు. వెంటనే నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ అధికారులను కోరినట్లు పల్లా బుచ్చయ్య తెలిపారు.

# ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మోత్కూరు, జూన్ 1 (ప్రజా జ్యోతి) :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని మోత్కూరు పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులు, ప్రజలకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రామచంద్ర గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు కారు పోతుల వెంకన్న, పన్నాల శ్రీవిద్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మందుల సురేష్ బద్దం నాగార్జున రెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అన్నెపు పద్మ, ముద్దశీ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్



**మోత్కూరు, జూన్ 1 (ప్రజా జ్యోతి):** పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపుతుందని దాచారం గ్రామ సర్పంచ్ కర్నే జ్యోతి వీరేశం అన్నారు. సోమవారం దాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి పూర్తి చేసుకున్న శ్రీరాముల నవీన్, అనూష నూతన గృహప్రవేశాన్ని ఆమె ప్రారంభించారు. లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు



**మోత్కూరు, జూన్ 1 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూర్ మున్సిపాలిటీ 8వ వార్డులో సూరారపు అనసూర్య రఘువేల్ ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మాట్లాడుతూ సొంతిల్లు కట్టుకోవడం మాకు ఎన్నో ఏళ్ల కల అని, ఆ కలను నెరవేర్చిన రేవంత్ రెడ్డి సర్కారుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకయ్య, అవిశెట్టి రాజాలు, జువ్వాజి అనిత, బండారు వెంకట్ రెడ్డి, లోడె రాజు, బుర్ర మచ్చగిరి, వార్డు ఆఫీసర్ గుర్రం సాయిసుప్రియ, బుర్ర రాము, ఎడ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా జి.నర్సయ్య

**మోత్కూరు, జూన్ 1 (ప్రజా జ్యోతి):** మోత్కూరు మున్సిపల్ నూతన కమిషనర్ గా జి.నర్సయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన యాదగిరిగుట్ట మున్సిపల్ మేనేజర్ గా పనిచేసి ప్రస్తుతం మోత్కూరు మున్సిపల్ కమిషనర్ గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరు మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు తనకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

# మత్స్య సహకార సంఘం అభివృద్ధికి తమను గెలిపించాలి



**అనంతగిరి జూన్ 01(ప్రజాజ్యోతి) :** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ పెద్ద చెరువు మత్స్య సహకార సంఘం తరపున పోటీ చేస్తున్న డైరెక్టర్ అభ్యర్థులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం నాగేంద్రబాబు (బెలూన్ గుర్తు), గుండ్లపల్లి రామారావు (గ్లాస్ గుర్తు), కందరబోయిన వేలాద్రి (కప్పు సాసర్ గుర్తు), ఐతనబోయిన వెంకన్న (బ్యాట్ గుర్తు), పిట్టల రాములు (కుండ గుర్తు), రెడ్డబోయిన ఉపేందర్ (రంపం గుర్తు), శీలం లక్ష్మయ్య (బుట్ట గుర్తు), వేముల గోపి (ట్యాప్ గుర్తు) మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, సభ్యుల సమస్యల పరిష్కారం, చెరువుల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తమను భారీ మెజార్టీతో గెలిపించి అవకాశం కల్పించాలని సభ్యులను కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు గుండ్లపల్లి శ్రీను హాజరై మాట్లాడుతూ, మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సొసైటీ బలోపేతం అయితే సభ్యుల కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు, మత్స్యకార సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఈనెల 5న, కళ్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం వద్ద బహిరంగ వేలం పాటలు



**దామరచర్ల, జూన్ 01, (ప్రజాజ్యోతి) :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం వద్ద వివిధ విక్రయాలు, సేకరణ కోసం ఈ నెల 5న, బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహ ణాధికారి గుజ్జుల కొండారెడ్డి సోమవారం తెలిపారు. జూలై 1 నుండి వచ్చే ఏడాది జూన్ 30 వరకు ఏడాది కాలపరిమితితో దేవస్థానం వద్ద దున్నపోతుల సేకరణ, కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు, లడ్డు ప్రసాదం విక్రయించే హక్కు, తలనీలాలు సేకరించే హక్కు, కొబ్బరి చిప్పలు సేకరించే హక్కు, పూలదండలునిమ్మకాయలు అమ్ముకునే హక్కులు దక్కించుకునేందు కోసం ఆసక్తి ఉన్నవారు వేలంపాటలో పాల్గొనాలని కోరారు. వేలంపాటలో పాల్గొనే వారు దున్నపోతుల సేకరణ, టెంకాయల అమ్మకాలు, లడ్డు ప్రసాదాల విక్రయాల హక్కుల కోసం లక్ష రూపాయల డిపాజిట్ చెల్లించాల్సి ఉండగా, మిగిలిన వాటికి రూ.50,000 చొప్పున డిపాజిట్ గా చెల్లించి వేలంపాటలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. పాట దక్కించుకున్న వారు వేలంపాటలు ముగిసిన 48 గంటల్లోగా సగం డబ్బులు చెల్లించాలని, మిగిలిన సగం జూలై 1 వ తారీఖు నాటికి వేలం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒకవేళ సకాలంలో వేలంపాట డబ్బులు చెల్లించని పక్షంలో, అప్పటివరకు చెల్లించిన డబ్బులు జప్తు చేసి, తిరిగి వేలంపాట నిర్వహిస్తామనితెలిపారు. మరిన్ని వివరాలకు పనివేళల్లో ఆలయ కార్యాలయాన్ని సంప్రదించాల్సిందిగా ఇ ఓ కోరారు

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



**ఆలేరు జూన్ 1 ప్రజాజ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం పెద్ద బావి (చాకంపల్లి) గ్రామంలో వెలుపుల లావణ్య సురేష్ ఇందిరమ్మ ఇల్లును గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జల్తారు రాజు, బండ రజిని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సాపిడి ఉపేందర్, గ్రామస్తులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు మదర్ డైరీ చైర్మన్‌గా కృష్ణ గౌడ్





**ఆలేరు జూన్ 1 ప్రజాజ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు మదర్ డైరీ చైర్మన్ గా ఐలి కృష్ణ గౌడ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన సంఘ డైరెక్టర్లకు పాడి రైతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారికి సూపర్వైజర్ అనిల్ కుమార్ ఎన్నిక నియామక పత్రం అందజేశారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగరాజు రామకృష్ణ, కొంతం వెంకటేశు, డైరెక్టర్లు సంఘ సభ్యులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

# జూన్ 3న జరిగే టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపు - ప్రతి మండలం,పట్టణాల నుండి జర్నలిస్టులు భారీగా తరలిరావాలి**



**నాగార్జునసాగర్,జూన్ 1 ప్రజా జ్యోతి :** జూన్ 3వ తేదీన నకిరేకల్ నియోజకవర్గంలో జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలం,పట్టణం నుండి జర్నలిస్టులు ఈ మహాసభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి,వారి హక్కుల రక్షణ కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడే నమ్మకమైన సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు,ఈ మహాసభలలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు,అలాగే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడం. ఇంటి స్థలాలు,ఇండ్ల నిర్మాణం చేపట్టడం, హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించడం. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, అలాగే నల్లగొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన ఈ ప్రతిష్టాత్మక మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు విరాహత్ అలీ,కె. రాంనారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్, జర్నలిస్టు నాయకులు పాకాల నరసింహ, టికే.ప్రకాష్, కోడ అప్పారావు, సిహెచ్. యోబురాజు,రవీంద్ర కుమార్,గోరంట్ల శివరామ ప్రసాద్, విజయ్, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ పీహెచ్‌సీలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

- పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ
- పొగాకు రహిత సమాజమే లక్ష్యం
- మర్రిగూడ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాలిని

**మర్రిగూడ, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని మర్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాలిని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు, యువతకు పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శాలిని మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో పొగాకు వినియోగం ప్రాణాంతక వ్యాధులకు మూలకారణంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.నేటి బాలలే రేపటి పౌరులు నేటి తరం యువత తెలిసి తెలియని వయసులో ధూమపానానికి బానిసలవుతున్నారు. ఇది వారి భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తోంది.ధూమపానం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు మరియు శ్వాసకోశ సంబంధిత సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, వారిని వ్యసనాలకు దూరంగా ఉంచేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ధూమపానం ప్రాణాంతకం పొగాకును వీడండి ప్రాణాలను కాపాడుకోండి వంటి నినాదాలతో ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో పొగాకు మానేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ దీపక్, హెల్త్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మలిదశ ఉద్యమకారుడు పిడమర్తి నాగరాజును ప్రభుత్వం ఆదుకోవాలి

**- జెఏసి నేత మారం శ్రీనివాస్**



**మిర్యాలగూడ, జూన్ 01,(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడి, రెండు కాళ్లు, ఒక చేయి కోల్పోయిన మలిదశ ఉద్యమకారుడు పిడమర్తి నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడకు వచ్చిన సందర్భంగా పిడమర్తి నాగరాజు కుటుంబాన్ని పరామర్శించారు. మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగోండి మురళీ యాదవ్, మారం సుభాషినిలు కలిసి పిడమర్తి నాగరాజును శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. అలాగే పిడమర్తి నాగరాజు కుటుంబానికి మారం సుభాషిని శ్రీనివాస్ వ్యక్తిగతంగా కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మారం శ్రీనివాస్, చేగోండి మురళి యాదవ్ లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా రైలు కిందపడి ఆత్మ బలిదానం చేసేందుకు ప్రయత్నించి అవయవాలు కోల్పోయిన పిడమర్తి నాగరాజు కుటుంబం నేడు దీనమైన పరిస్థితిలో ఉందన్నారు. నాగరాజు తండ్రి ధర్మయ్య పక్షవాతంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నాగరాజుకు కొంత ఆర్థిక సాయం చేసింది.నేటి తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# సారూ... మా కొద్దీ కార్యదర్శి...!

**అవంతిపురం పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**



**మిర్యాలగూడ, జూన్ 01, (ప్రజాజ్యోతి) :** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి, తిరిగి అవంతిపురంకి కార్యదర్శిగా వచ్చినసోమిడి గాయత్రి పై విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటూ సోమవారం అవంతిపురం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన గాయత్రి పనులు చేయకుండానే బిల్లులు పెట్టి 78 లక్షల పంచాయతీ నిధులు పక్కదారి పట్టించింది అన్నారు. ఇంటి పన్నులు వసూలుచేసి నకిలీ రశీదులు ఇచ్చి పంచాయతీకి రావలసిన ఇంటి పన్నులను స్వాహా చేసిందన్నారు. పంచాయతీ పరిధిలో అక్రమ లేఔట్లకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చి, ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొట్టిందన్నారు. ప్రభుత్వ భూముల్లో ఏర్పాటు చేసుకున్న ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇచ్చి, రివిజన్ రిజిస్టర్‌లో నమోదు చేయడమే కాక, అసలు ఇల్లే లేని ఖాళీ స్థలాలకు ఇల్లు ఉన్నట్లుగా ధ్రువీకరణలు చేస్తూ ఒక్కొక్క ఇంటి నుండి 60 నుంచి 90 వేల రూపాయలు స్వీకరిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లకు తన వంతు సహకారం అందించిందని ఆరోపించారు. గ్రామపంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్, ట్రాలీ, వాటర్ ట్యాంకులకు ఆర్‌టిఓ రిజిస్ట్రేషన్ చేయించకుండానే 1.45 లక్షల రూపాయలు డ్రా చేసుకొని తన సొంత అకౌంట్లో వేసుకున్నట్లుగా ఆరోపించారు. గతంలో ఈ ఆరోపణలపై అధికారులకు ఫిర్యాదు చేయగా, అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరుపకుండానే బదిలీ చేశారని, తిరిగి మూడు సంవత్సరాలకు పైగా పనిచేసిన అవంతిపురం గ్రామానికి గ్రామ కార్యదర్శిగా నియమించారని అన్నారు. అవంతిపురంలో అక్రమ రాబడి కి అలవాటుపడ్డ పంచాయతీ కార్యదర్శి తన అక్రమాలను కొనసాగించేందుకు కొందరు అధికారుల అండతో తిరిగి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న గ్రామానికి కార్యదర్శిగా రావడం వ్యవస్థలో లోపాలను బహిర్గతం చేస్తుందని అన్నారు. కార్యదర్శి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి కుమార్ తదితరులు ఉన్నారు.

# కార్మికులు ఐక్యంగా ఉండాలి

**గన్న చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**హుజూర్ నగర్ జూన్ 01 (ప్రజా జ్యోతి) :** కార్మికులు ఐక్యంగా ఉండడం ద్వారా తమ సమస్యలు పరిష్కారం చేసుకొనవచ్చని అన్నారు. సోమవారం హుజూర్ నగర్ మండలం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. పెయింటింగ్ కార్మికులు నేడు బహుళ అంతస్తుల పై నుండి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇండ్లను రంగురంగులుగా తీర్చిదిద్దుంటారు. వారి జీవితాలు చాలా చిన్న భిన్నంగా ఉంటాయని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ హుజూర్నగర్ లో రామస్వామి గట్టు వద్ద నిర్మించిన జి ప్లస్ వన్ ఇళ్లలో నిరుపేదలైనా పెయింటింగ్ కార్మికులకు ఇవ్వాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ సమావేశంలో పెయింటింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించుకోవాలని కొన్ని తీర్మానాలు చేసుకున్నారు.. అనంతరం నూతన కన్వర్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, హుజూర్నగర్ పట్టణ రైతు సంఘంఅధ్యక్షులు జక్కుల రమేష్ కన్వీనర్ కమిటీ సభ్యులు తమ్మిశెట్టి రవి సింగం నాగరాజు కాకి సురేష్ గాజనబోయిన రాము ఆవుల నాగేశ్వరరావు పి ప్రశాంత్ నరేష్ ఉపేంద్ర చారి తురకఅంజయ్య ఎస్ కే జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మూడు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం
- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**ఆలేరు జూన్ 1 ప్రజాజ్యోతి :** పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పిస్తున్నామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కోనాపురం రేణుక సాయిలు, అంకిరెడ్డి సమ్మయ్య, చింతకింది వాని కుటుంబాల ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం కార్యక్రమంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి లబ్ధిదారులకు పట్టుబట్టలు అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి అర్హత కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత ఆత్మగౌరవానికి ప్రతిక అని పేర్కొంటూ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన దయంగా పెట్టుకొని పనిచేస్తుందన్నారు. లబ్ధిదారులు సంతోషంగా కొత్త ఇంటిలో జీవనం ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జగన్మోహన్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు వానరాశి మరియమ్మ మార్క్, ప్రస్తుతం ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, జట్ట నీరజ సిద్దులు, టౌన్ అధ్యక్షులు సాగర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గంధ మల్ల అశోక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, నాయకులు పోరెల్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మంజీరలో అక్రమ ఇసుక దందా...?

తగ్గెల్లి గ్రామస్తుల్లో ఆందోళన

ప్రజా జ్యోతి. బోధన్. జూన్ 1..



నిజామాబాద్ జిల్లా సాలురా మండలం తగ్గెల్లి సమీపంలోని మంజీర నదిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయంటూ స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన కొందరు వ్యక్తులు తెలంగాణ పరిధిలోకి ప్రవేశించి జేసీబీల సహాయంతో భారీగా ఇసుకను తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ తవ్వకాలతో నది పరిసర ప్రాంతాల్లో లోతైన గుంతలు ఏర్పడి రైతులు, పశువులకు ప్రాణాపాయం ఏర్పడుతోందని చెబుతున్నారు. గతంలో ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధిక స్థాయిలో ఇసుక తొలగింపుతో భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఇప్పటికే నీటి సమస్య ఉండగా, నదిలో ఇసుక తగ్గిపోవడం వల్ల బోర్లలో నీటి మట్టాలు మరింత పడిపోయే అవకాశం ఉందని అంటున్నారు. పరిస్థితి మరింత విషమించేలోపు జిల్లా కలెక్టర్, యంత్రాంగం స్పందించి ఘటనపై సమగ్ర విచారణ జరిపి అక్రమ తవ్వకాలను అడ్డుకోవడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### పోతంగల్ మంజీరా నదిలో ఆకస్మికంగా

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థికసహాయం

కోటగిరి, జూన్ 1, ప్రజా జ్యోతి.



పోతంగల్ మండల కేంద్రంలో నిన్నటి రోజున మంజీరా నదిలో అకస్మాత్తుగా నీటిలో మునిగి చనిపోయిన నిరుపేద కుటుంబానికి, చెందిన, కుర్మ గంగుండ, కుటుంబ సభ్యులకు బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ . స్థానిక బీజేపీ నాయకులు ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో పోతంగల్ మండల బీజేపీ అధ్యక్షులు కల్లూరి హనుమాన్లు, మండల సీనియర్ నాయకులు పబ్బ శేఖర్, ఆలపాటి హరికృష్ణ, పత్తి సతీష్, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కొప్పర్గలో భారీగా ఇసుక డంపు పట్టించుకోని అధికారులు

ప్రజా జ్యోతి బోధన్. జూన్ 1.



నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలో కోపర్గా గ్రామంలో అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకుని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సరఫరా చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు . కానీ రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తూ డంపులు చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అక్రమ ఇసుక రవాణా కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇసుక మాఫియాను అరికట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు ఇందిరమ్మ ఇళ్ల.పేరు చెప్పి రాత్రి సమయంలో ఇసుకను తరలించి అమ్ముకుంటున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు

### హైదరాబాద్‌లో ఏనుగు రవీందర్ రెడ్డిని

## మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ ఆర్సి, జూన్ 1 (ప్రజా జ్యోతి)



హైదరాబాద్‌లో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి నీ బాన్సువాడ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, బోర్లం మైనారిటీ మాజీ సదర్ కుమారుని వివాహానికి హాజరై ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏనుగు రవీందర్ రెడ్డి సేవలు బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని కొనియాడారు. అలాగే వివాహ వేడుకకు ఆయన హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పట్లోల దేవేందర్ రెడ్డి, దేశాయిపేట సర్పంచ్ జ్యోతి బోనకర్ ప్రకాష్, దుర్కి సర్పంచ్ నారా గౌడ్, మజీద్ కమిటీ మాజీ సదర్ దడిగే హైమద్, వార్డు సభ్యులు మహబూబ్, అలాగే బాన్సువాడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగి, స్థానిక రాజకీయ మరియు సామాజిక అంశాలపై కూడ చర్చించినట్లు నాయకులు తెలిపారు.

### జిల్లా మత్స్య శాఖ

## అధికారిగా లయబ్ మొయినుద్దీన్

కామారెడ్డి ప్రతినిధి జూన్ 01. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా మత్స్య శాఖ అధికారిగా లయబ్ మొయినుద్దీన్ ఎఫ్ఎసి గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.



### షబ్దిపూర్ గ్రామంలో ఘనంగా

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం

– పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ సెక్రెటరీ

కామారెడ్డి రూరల్ జూన్ 1 ప్రజా జ్యోతి



కామారెడ్డి మండలం, షబ్దిపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహాల గృహప్రవేశ కార్యక్రమం సోమవారం షబ్దిపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మండల కేంద్రాలతో పాటు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి గృహప్రవేశం చేశారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత గృహం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ మాట్లాడుతూ, గ్రామంలోని లబ్ధిదారులు తమ సొంత గృహాల్లోకి ప్రవేశించడం ఆనందదాయకమని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగం, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు నర్సా గౌడ్, గంగరాజు, సీహెచ్ నర్సింలు, పరశు రాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని లబ్ధిదారులు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి అందరి ప్రశంసలు అందుకుంది.



### నారాయణ సీబీఎస్ఈ కేశపూర్

## బ్రాంచ్‌ని సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి

– యుఎస్ఎఫ్ఐ, ఏఐఎఫ్ డీఎస్, టీజీవీపీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జూన్ 01:






ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ లక్షల ఫీజులతో అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్న నారాయణ సీబీఎస్ఈ కేశపూర్ బ్రాంచ్ ని సీజ్ చేసి యజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని ఈరోజు యు ఎస్ ఎఫ్ ఐ, ఏఐఎఫ్డిఎస్, టీజీవీపి, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, టీజీవీపి జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్, ఏఐఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి మైత్రి రాజశేఖర్, మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరశీ ప్రారంభం కాకముందే డిచ్పల్లి మండలం పరిధిలోని కేశపూర్ గ్రామ శివారులో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డదారిలో పూర్తిగా నిర్మాణం కాని భవనంలో సీబీఎస్ఈ పేరుతో జిల్లా ప్రజానీకాన్ని మభ్యపెడుతూ లక్షల ఫీజులను వసూలు చేస్తూ అక్రమంగా అడ్మిషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులను ప్రశ్నించగా ఎలాంటి అనుమతులు లేవని మాటల వరకే చెబుతున్నారు కానీ చేతల్లో మాత్రం ఆ విద్యాసంస్థలను అడ్డుకునే విషయంలో ముందుకు రాకపోవడం ముఖ్యంగా డిచ్పల్లి ఎంఈఓ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ యాజమాన్యానుకూల వైఖరిని ప్రదర్శించడం పలు అనుమానాలకు దారితీస్తుందని విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చుతున్న నారాయణ కార్పొరేట్ సంస్థ లాంటి యాజమాన్యాలకు కొమ్ము కాయడం సహించదగినది కాదని జిల్లా కలెక్టర్ గారికి వివరించగా కలెక్టర్ గారు డీఈఓ గారికి ఈ కంప్లైంట్ ను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఇకనైనా విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని భవనాన్ని సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి విద్యారంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉంటాయని వెనకడుగు వేసే ప్రస్తావనే లేదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పి మహేష్, నాయకులు మారుతి, జి మహేష్, టీజీవీపీ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు, ఏఐఎఫ్ డిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వినోద్, లు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులందరికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 4 వేల రూ, పింఛన్ ఇవ్వాలంటూ కోటగిరి ఎంపీడీవో కార్యాలయం ముందు బీడీ కార్మికుల ధర్నా

కోటగిరి, జూన్ 1, ప్రజా జ్యోతి.






కోటగిరి మండల కేంద్రంలో నీ దేశబీడి, చారి బీడీ, కార్మికులందరూ కలిసి సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని మహిళలందరినీ కోటీశ్వరులను చేస్తానంటూ రాష్ట్రంలోని బీడీ కార్మికులను కూటికి లేకుండా చేస్తున్న రేవంత్ రెడ్డి. బి.మల్లేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు. సోమవారం నాడు నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ముందు బీడీలు చేసే కార్మికులందరికీ చేయూత పథకం ద్వారా 4వేల రూ:ల పింఛన్ ఇవ్వాలంటూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ) బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మహిళా బీడీ కార్మికులతో ధర్నా చేసి, ఎంపీడీవో గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రంతో పాటు బీడీ కార్మికుల వ్యక్తిగత దరఖాస్తు ఫారాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు బి.మల్లేష్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ లో అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాకు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన 100 రోజులలో నే పింఛన్లు రానటువంటి బీడీ కార్మికులందరికీ కట్ ఆఫ్ డేటును తొలగించి 4వేల రూపాయలు ఇస్తానని 2016 రూపాయలు వస్తున్నటువంటి వారికి కూడా 4000 రూపాయల కాడికి పెంచి ఇస్తానని హామీ ఇచ్చి నేటికీ రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ఆ హామీని అమలు చేయక బీడీ కార్మికులకు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు రాష్ట్రంలో బీడీ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు నెలలో 10, 12 రోజులకు సరిపడ కాకుండా సగం పని మాత్రమే యజమానులు పని కల్పించడంతో కూటికి లేక బీడీ కార్మికులు గోస పడుతుంటే, మన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని మహిళలందరినీ కోటీశ్వరులను చేస్తానంటున్నారని, ఇలాంటి మాటలతో మధ్య పెట్టకుండా వెంటనే బీడీ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం చేయూత పథకం ద్వారా 4000 రూపాయల పెన్షన్ వెంటనే ఇవ్వాలని లేనట్లయితే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బీడీ కార్మిక నాయకులు కళావతి,లక్ష్మి, గంగామణి, సావిత్రి,, వద్దే లలిత, సుజాత, సునీత, సునంద, తదితర బీడీ కంపెనీ కార్మికులు అధిక సంఖ్యలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఆయా డివిజన్ పరిధిలోనే సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలి

- వ్యయప్రయాసలకు గురై జిల్లా కేంద్రానికి రావద్దు
- స్థానిక స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి జూన్ 01. (ప్రజాజ్యోతి)

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ఇన్‌చార్జ్) ఎన్.వి. గిరి, జిల్లా పరిషత్ సీఈఓ చందర్‌లతో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 105 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు బాన్సువాడ, ఎల్లారెడ్డి డివిజన్‌లలో కూడా ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా డివిజన్‌ల పరిధిలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత డివిజన్ కార్యాలయాల్లోనే సమర్పించి పరిష్కారం పొందాలని సూచించారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం అనవసరంగా వ్యయప్రయాసలకు గురై జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని, స్థానిక స్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణిలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ శాఖలో ఇద్దరు

## హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతి

కామారెడ్డి ప్రతినిధి జూన్ 01. (ప్రజాజ్యోతి)









కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)లుగా పదోన్నతి పొందిన ఇద్దరు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించి, నూతన హోదా చిహ్నాలను అలంకరించారు. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పండరి గౌడ్, తాడ్వాయి పోలీస్ స్టేషన్‌కు చెందిన వై. రాజేందర్‌లు హెడ్ కానిస్టేబుల్ హోదా నుంచి ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేయగా, ఎస్పీ వారికి నూతన హోదా చిహ్నాలను అలంకరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పదోన్నతులు కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా, మరింత బాధ్యతాయుతమైన సేవలను అందించేందుకు అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారి నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖలో కష్టపడి, నిబద్ధతతో పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం మరియు పదోన్నతులు తప్పకుండా లభిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. పదోన్నతి పొందిన అధికారులు తమ నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ శాఖకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

- హోదా చిహ్నాలు అలంకరించిన జిల్లా ఎస్పీ
- పదోన్నతులు బాధ్యతలను మరింత పెంచుతాయి
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

## వ్యవసాయ భూసాంద్రత పెంచుకోవాలి

– వరి కొయ్యలు కాలుస్తే జరిమానా తప్పదు

– ఏవో భాను శ్రీ

రామారెడ్డి జూన్ 01 (ప్రజా జ్యోతి)



వరి కొయ్యలను కాల్చవద్దు అని రామారెడ్డి మండల ఏవో భాను శ్రీ ప్రకటన ద్వారా తెలిపారు. పొలాల్లో వరి కొయ్యలు, ఇతర అవశేషాలు తొలగించడం కోసం రైతులు వాటికి మంటలు పెట్టి కాల్చడం వల్ల నేలలో ఉన్న సాగుకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, ఇతర జీవ పోషకాలు నశించి భూమి నిస్సారం అవుతుంది. ఆ తర్వాత ఎన్ని రకాల ఎరువులు వేసిన మొక్కకు అందదు, దీంతోపాటు వారి ప్రాణాలకు సైతం ముప్పు జరిగే అవకాశాలు ఉన్నాయి. భూపాలపల్లి జిల్లాలో ఓ రైతు తన పొలంలో వరి కొయ్యలకు నిప్పంటించారు. మంటలు ఇతరుల పొలాల్లోకి వెళ్తుంటే ఆర్పే ప్రయత్నంలో సజీవ దహనం అయ్యారు. అది చూసిన ఆయన భార్య స్పృహ తప్పి పడిపోయి ఆసుపత్రిలో మృతి చెందారు. అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో వరి కోయలకు నిప్పు పెట్టి ఆర్పే ప్రయత్నంలో ఊపిరాడక ఓ రైతు ప్రాణాలు కోల్పోయారు. అగ్ని ప్రమాదాలు సంభవించి రైతుల వ్యవసాయ సామాగ్రి నష్టం జరుగుతుంది. పైగా వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. జీవో నెంబర్ 27 తేదీ 10.07.2017 ప్రకారం సాధారణ వ్యర్థాలు కాల్చితే 5000 రూపాయలు భారీ వర్ధాలకు నిప్పు పెడితే 25,000 రూపాయలు గ్రామపంచాయతీ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు జరిమానా వేస్తారు. అందుకే రైతులు ఇలాంటి సులభమైన మార్గాలు ఎంచుకోకుండా పంట అవశేషాలను నేలలోనే కలియదున్నాలి. అలా చేయడం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడి వస్తుంది. రసాయన ఎరువుల వాడకం తగ్గి పెట్టుబడి ఖర్చు కూడా కలిసి వస్తుంది. రైతులు చైతన్యవంతమైనప్పుడే పర్యావరణాన్ని కాపాడుకుని భూసాంద్రత పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

# ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలి

– డాక్టర్ పెద్దిరాజు

**మిరుదొడ్డి, జూన్ 1, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న సిద్దిపేట జిల్లాలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్దిరాజు పిలుపునిచ్చారు. సోమవారం మిరుదొడ్డి విలేకరులతో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే తెలంగాణ ఉద్యమకారులు ఉదయం పది గంటలకు రంగదాంపల్లి చౌరస్తాలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించాలని తెలిపారు. అనంతరం అక్కడి నుంచి సిద్దిపేట ప్రెస్ క్లబ్‌కు చేరుకొని ఉదయం పదకొండు గంటలకు నిర్వహించే ఉద్యమకారుల సభలో పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, కళాకారుల, న్యాయవాదులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించే విధివిధానాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించి, ఉద్యమకారుల అభిప్రాయాలను సేకరించడం



జరుగుతుందని తెలిపారు. సభలో వ్యక్తమైన సూచనలు, అభిప్రాయాల ఆధారంగా సమగ్ర నివేదికను రూపొందించి, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కమిటీకి సమర్పించనున్నట్లు డాక్టర్ పెద్దిరాజు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేసి సభ విజయవంతానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వార్డ్ సభ్యులను దుసురుగా మాట్లాడిన సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు

**హత్నూర 1జూన్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామ పంచాయతీలో జరిగిన సాధారణ సమావేశంలో వార్డు సభ్యులు అభివృద్ధి పనులు మరియు ఆదాయం ఖర్చులపై ఆరా తీయగా సర్పంచ్ వావిలాల సంగీత భర్త నర్సింలు వార్డు సభ్యులకు చెప్పకుండా తనకు నచ్చిన పనులు చేస్తుండడంతో సోమవారం నాడు జరిగిన సమావేశంలో ప్రశ్నించిన వార్డు సభ్యులను సర్పంచ్ వావిలాల సంగీత నా ఇష్టం వచ్చినట్టు నేను చేస్తా అడగడానికి మీరెవరు అని దుసురుగా కించ పరిచే విధంగా అవమానం పరిచినందుకు సాధారణ సమావేశం నుండి బయటకు వచ్చి నిరసన తెలియజేసిన దౌల్తాబాద్ గ్రామ వార్డు సభ్యులు పిల్లముల్ల యాదయ్య, మహమ్మద్ గౌస్ పిల్లముల్ల




రవి, కొన్యాల శ్రీనివాస్ మరియు అరిగె సిరిష సాయికుమార్ తదితరులు

# గుండ్ల మాచునూరులో అభివృద్ధి పనులు శంకుస్థాపన

**హత్నూర 1 జూన్ (ప్రజాజ్యోతి)** హత్నూర మండల్ గుండ్లమాచునూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులను సోమవారం నాడు సర్పంచ్ బి.శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రాధాన్యత పరంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పెద్ద చెరువులో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన పుడికతీత పనులతో చెరువు లోతు కావడంతో పాటు ఆమట్టిని పొలాలలో వేసుకున్నట్లయితే సారవంతం పెరిగే అవకాశం ఉందని అన్నారు. చెరువులో తీసిన మట్టిని రైతులు పొలాల్లో లో వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గునుకుంట్ల శంకర్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వాడు సభ్యులు బద్రేశ్ శివకుమార్ మల్లమ్మ అంకిత ప్రభాకర్ జలీల్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





# అంగన్వాడి పిల్లలకు బట్టల పంపిణీ

– అంగన్వాడీలోని చిన్నపిల్లలకు పౌష్టికాహారం

– 20 వ వార్డు కౌన్సిలర్ ఐరెని అఖిల – సాయి తేజ గౌడ్

**దుబ్బాక ప్రతినిధి , జూన్ 01 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి చిన్నపిల్లలకు పంపిణీ చేయడం జరుగుతుందని 20 వార్డు కౌన్సిలర్ ఐరేని అఖిల – సాయి తేజ గౌడ్ అన్నారు. సోమవారం రోజున 20 వార్డులో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఐదు సంవత్సరాలలోపు చిన్నపిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించినట్లయితే వారికి మంచి పౌష్టికాహారం అందుతుందన్నారు. అంతేకాకుండా అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని వారి తెలిపారు. తల్లిదండ్రులు తప్పకుండా ఐదు సంవత్సరాలలో పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలలోనే చేర్పించాలని వారు కోరారు. ప్రతి ఒక్క చిన్నారికి పౌష్టిక ఆహారంతో పాటు, బాలింతలకు నాణ్యమైన గుడ్లు పాలు అందించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, అంగన్ టీచర్, ఆయా వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసులకు ఆహ్లాదం

కొల్లూరులో పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే

**(రామచంద్రాపురం, జూన్1)** రామచంద్రాపురం మండలం పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో స్థానిక ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన పార్కును సోమవారం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి పార్కును ప్రారంభించిన అనంతరం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, పచ్చదనంతో కూడిన ఈ పార్కు స్థానిక కాలనీ ప్రజలకు ఎంతో మానసిక ఉల్లాసాన్ని, ఆహ్లాదాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో నివసించే ప్రజల ఆరోగ్య రక్షణకు, ఆహ్లాదకర వాతావరణం కల్పించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ పార్కు ఉదయం వేళల్లో వాకింగ్ చేయడానికి, సాయంత్రం సమయంలో పిల్లలు, వృద్ధులు విశ్రాంతి



తీసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. కాలనీ వాసులు పార్కును పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టా మార్పిడి కోసం
# కార్యాలయాలు చుట్టూ తిరిగిన పరిష్కారం కరువు

– ప్రొసీడింగ్స్ అమలు చేయాలని బాధితురాలు ఆవేదన

– పట్టా మార్పిడి కోసం కమటం ఎల్లవ్వ పడిగాపులు

**దౌల్తాబాద, జూన్ 01: ( ప్రజా జ్యోతి)** భూమి కొనుగోలు చేసి సాగు చేస్తు కబ్జాలో ఉన్నప్పటికీ పట్టా మార్పిడి కోసం సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ప్రొసీడింగ్ ఇవ్వడంలేదని దళిత మహిళా రైతు ఆవేదన చెందుతుంది. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన కమటం ఎల్లవ్వ తన పట్టా భూమికి సంబంధించిన 2017 నాటి ప్రొసీడింగ్స్‌ను అమలు చేయాలని అధికారులను వేడుకుంటున్నా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లింగరాజుపల్లి శివారులోని సర్వే నంబర్లు 107/ఆ/2, 103/ఖ/2లలో మొత్తం 2 ఎకరాల 13 గుంటల భూమికి సంబంధించి డి.ఆర్. భూక్‌లో క్రమసంఖ్య 2405/2017 కింద ప్రొసీడింగ్స్ ఉన్నప్పటికీ అవి ఇప్పటి వరకు అమలు కాలేదని తెలిపారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంతో పాటు సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ ఎన్నోసార్లు తిరిగినా సమస్యకు పరిష్కారం లభించలేదని ఆమె వాపోయారు. కార్యాలయాల వద్ద తిరిగి తిరిగి విసుగెత్తిపోయినా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నానని, తన ఆరోగ్య పరిస్థితి కూడా దెబ్బతింటోందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి 2017లో జారీ



చేసిన ప్రొసీడింగ్స్‌ను అమలు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు మరోసారి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. దళిత పేద మహిళగా ఎన్నేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న తన సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణిలో 126 వినతులు స్వీకరణ

**సిద్ధిపేట, మే 25, (ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో





ప్రజావాణికి వచ్చి సమర్పించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 126 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ, ఎస్డీసీలు వరలక్ష్మి, సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో గ్రూపు
# రాజకీయాలే ఎక్కువ: అభివృద్ధి కనిపించడం లేదు

– కాంగ్రెస్‌ను వీడిన సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 01 :** మెదక్ జిల్లా తూప్రాన్ ఉమ్మడి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వంతో పాటు సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమం, ఆరు గ్యారంటీలపై నమ్మకంతో పార్టీ మారామని తెలిపారు. అయితే ప్రస్తుతం రైతుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని అన్నారు. రైతులకు హామీ ఇచ్చిన బోనస్ ఇప్పటికీ అందలేదని, కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత, లారీల కొరత, లోడింగ్–అన్‌లోడింగ్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ధాన్యం తరలింపులో ఆలస్యం కారణంగా రైతులు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి



కనిపించడం లేదని విమర్శించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు పెరిగిపోయాయని, నామినేటెడ్ పోస్టుల కోసం కొనుగోలు–అమ్మకాలు జరుగుతున్నాయే తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని మండిపడ్డారు. గజ్వేల్గా పార్టీ ఇంచార్జ్ నర్సారెడ్డి కూడా రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులకు న్యాయం చేయలేని పరిస్థితుల్లో పదవిలో కొనసాగడం కంటే రాజీనామా చేయడమే మంచిదని భావించానని బాలకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాగులపల్లి మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆడపిల్లకు అండగా కల్యాణలక్ష్మీ

– కళ్యాణలక్ష్మీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**అల్లాదుర్గం జూన్ 01 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు అల్లాదుర్గంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి మాట్లాడుతూ పేద , మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఆడపడుచుల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బలరాం, వివిధ గ్రామాల సర్పంచులు సౌమ్య సురేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ నాయక్, గోపాల్ రెడ్డి, నాయకులు నర్సింలు, విట్టల్ ,భూమిరెడ్డి, జైపాల్, తదితరులున్నారు.




# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

– పాకాల శ్రీనివాస్, మగ్దుంపూర్ సర్పంచి

**నంగునూరు, జూన్ 1(ప్రజా జ్యోతి):–** అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ అన్నారు. మండల పరిది లోని మగ్దూంపూర్ లో సోమవారం సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి పాకాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి నిరుపేద సొంత ఇంటి కల నెరవేరేలా ప్రయత్నిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి శామంతుల లాస్య నర్సింలు, పంచాయతీ కార్యదర్శి గౌతం, వార్డు సభ్యులు పాకాల రాకేశ్, అచ్చిన హరికిషన్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు పలారపు పరమేశ్వర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది మధు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి
# అనంతలోకాలకు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు వల కాళ్లకు చుట్టుకుని నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మండల పరిధిలోని గూడెంగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అవంచ పోచయ్య (48) శనివారం రాత్రి చేపల వలతో సమీపంలోని పెద్ద చెరువుకు వెళ్లాడు. వల విసురుతున్న సమయంలో అది కాళ్లకు చుట్టుకోవడంతో నీటిలో మునిగి శవమయ్యాడు. రాత్రంతా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెతుకుతుండగా, సోమవారం ఉదయం చెరువులో బోర్లా పడి ఉన్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భర్త మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని భార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శ్రీకారం

– నాలుగు వార్డుల్లో మున్సిపల్ అభివృద్ధి పనులు






**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలోని 2, 4, 12, 14 వార్డులలో మౌలిక వసతుల కల్పనకు ప్రజాప్రతినిధులు శ్రీకారం చుట్టారు. ఈ వార్డులలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను సోమవారం స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, కౌన్సిలర్లు సుధీర్, ధావూద్, ఇల్యాస్ ఖాన్, అంజనేయులు, రవి, బాల్‌రెడ్డి, బిక్షపతి, రాజు, షేక్ హుస్సేన్, మొయిజ్, నాయకులు చింతకుంట శ్రీకాంత్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు
# నాణ్యమైన వైద్యమందించాలి

– నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన, నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, వివిధ వార్డులను వైద్య సేవలు, మందుల లభ్యత, పారిశుధ్యాన్ని పరిశీలించారు. రోగులతో స్వయంగా మాట్లాడి డాక్టర్ల లభ్యతపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి 60 శాతం నిధులు ఖర్చు చేస్తోందని, ఎన్‌హెచ్‌ఎం కింద పేదలకు నిధులు కేటాయిస్తోందన్నారు. వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మండల పరిధిలోని చిన్నచింతకుంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోళ్లలో జరుగుతున్న ఆలస్యంపై రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌తో చరవాణిలో మాట్లాడారు. రోజుకు నాలుగు లారీల చొప్పున పంపించి, రాబోయే నాలుగు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట భాజపా జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఈటెల రాజేందర్‌పై దుష్ప్రచారాన్ని ఖండించిన బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్



**పరిగి, జూన్ 01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుడు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌పై పోస్టర్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఉద్దేశపూర్వకంగా అపఖ్యాతి కలిగించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నేతలలో ఈటెల రాజేందర్ ఒకరని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిని అపఖ్యాతి పాలుచేయాలనే ప్రయత్నం మేలిమి బంగారానికి బురద అంటించినట్లేనని, ఎంత దుష్ప్రచారం చేసినా ఆయన ప్రజాదరణ, సేవాభావం తగ్గబోదని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేతగా, ఎమ్మెల్యేగా, శాసనసభలో తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించిన ప్రతిపక్ష నేతగా, రాష్ట్ర సాధకునిగా, మంత్రిగా, ప్రస్తుతం ఎంపీగా ప్రజలకు సేవలందిస్తున్న ఈటెల రాజేందర్ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు కుట్రపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా ఈటెల రాజేందర్‌కు భవిష్యత్తులో అవకాశాలు రాకుండా చేయాలనే సంకుచిత భావంతో ఇలాంటి దుష్ప్రచారాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంపూర్ణ మద్దతు ఉన్న నాయకుడిపై జరుగుతున్న ఈ దుష్ప్రచారానికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

– కొత్తూరు జెడ్పీహెచ్ఎస్ 2001-02 బ్యాచ్ ఆధ్వర్యంలో వేడుకలు



**కొత్తూర్ జూన్ 01 (ప్రజాజ్యోతి) :** కొత్తూరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ పాఠశాల 2001-02 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం నందిగామ మండల పరిధిలోని పిట్టలగూడ గ్రామంలో గల ట5 ఫార్మ్ హౌస్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులంతా ఏకీకృతమై తమ చిన్న నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. తమ చిలిపి, అల్లరి చేష్టలు వంటి మధురానుభూతులను నెమరువేసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఆరగించి గేమ్స్, డీజే ఆట, పాటలతో ఎంతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో ఇమ్మిరిగేషన్ అధికారుల తనిఖీలు

– నకిలీ వీసాతో ప్రయాణికుడు అరెస్ట్

– శంషాబాద్ నుండి కౌలాలంపూర్ వెళ్తున్న ప్రయాణికుడు

– ఎయిర్పోర్ట్ పోలీసులకు అప్పగించిన ఇమ్మిరిగేషన్ అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,జూన్ 01 (ప్రజా జ్యోతి) :** నకిలీ వీసాతో విదేశాలకు వెళుతుండగా ఓ ప్రయాణికున్ని ఇమ్మిరిగేషన్ అధికారులు అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. హైదరాబాద్ నుండి కౌలాలంపూర్ వెళ్లేందుకు ఓ ప్రయాణికుడు సోమవారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు విమానాశ్రయంలో ఇమ్మిరిగేషన్ అధికారులు అతని పాస్ పోర్ట్, వీసాను తనిఖీ చేయగా నకిలీ వీసా అని తేలడంతో ప్రయాణికున్ని అదుపులోకి తీసుకొని నకిలీ వీసాను స్వాధీనం చేసుకొని శంషాబాద్ విమానాశ్రయంలోని అవుట్ పోస్ట్ పోలీసులకు ప్రయాణికుని అప్పగించారు. ఎయిర్పోర్ట్ పోలీసులు ప్రయాణికులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పుల బాధ భరించలేక బట్టల వ్యాపారి ఆత్మహత్య

– మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** బట్టల వ్యాపారంలో నష్టం వచ్చి అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడాలో నివాసముండే బండారి శ్రీసాయిలు, భార్య బండారి మౌనికలు ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. బండారి శ్రీసాయిలు గత పది సంవత్సరాలు నుండి బట్టల వ్యాపారం చేస్తున్నాడు అయితే అట్టి వ్యాపారం సరిగా నడవకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. అయితే బట్టల షాప్ మూసివేసి ఇంటికి వచ్చి బెడ్ రూమ్ లోకి వెళ్ళిపోయాడు చేపట్టి తర్వాత పిలవడానికి మెల్లగా లోపటికి వెళ్లి గడియ పెట్టి ఉండడంతో ఎంతసేపు పిలిచినా పలకకపోవడంతో వెంటనే అనుమానం వచ్చు కుల సహాయంతో డోర్ తీయగా బెడ్ రూమ్ లో గల కిటికీ ఇనుప రాడుకు చున్నీతో ఉరివేసుకొని కనిపించడం వెంటనే దించి చూడగా అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. అయితే ఇట్టి మరణానికి తన భర్త ఆర్థిక ఇబ్బందులతో, అప్పుల బాధతో మనస్థాపానికి చెంది మరణించాలని పోలీసులకు తెలపడంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు రావాలి : డా. పిడమర్తి రవి



**పరిగి, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. జూన్ 21న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం పరిగి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అడ్వకేట్ ఆనంద్ గౌడ్, జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు వెంకట్ రాములు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, సీపీఐ నాయకులు పీర్ మహమ్మద్, ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నక్క రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, పెన్షన్లు అందించడంతో పాటు నామినేటెడ్, పార్టీ పదవుల్లో తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి జిల్లావ్యాప్తంగా ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఎర్రగడ్డపల్లి గోపాల్, ఓయూ జేఏసీ నాయకులు రహీం, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్మకన్నలో అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్య వ్యవస్థ

– మంచినీటి పంపు వద్ద పేరుకుపోయిన నాచు

– రోగాల భారిన పడక తప్పదు అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు





**తాండూరు జూన్ 1 ప్రజా జ్యోతి :**
తాండూరు మండలం ఎల్మకన్న గ్రామంలో పారిశుధ్య వ్యవస్థ రోజు రోజురోజుకు అస్తవ్యక్తస్థలంగా మారిపోతుంది. మురుగునీటి కాలువలలో గడ్డి మొక్కలు మొలిచి పూర్తిగా మూసుకుపోయే స్థితికి చేరుకున్నాయి. దీంతో మురుగునీరు వెళ్లడం కూడా సాధ్యమయ్యే పరిస్థితి కనబడటం లేదని స్థానిక గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. పాలకులు,అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలా మారిందని చెప్తున్నారు. తాగునీటిని పట్టుకునే పంపు వద్ద అనేక రోజులుగా పట్టించుకోకపోవడంతో నాచుతో నిండిపోయి పచ్చని మొలకల వలే కనిపిస్తుందని గుర్తు చేశారు. ఇలాగే ఉంటే రానున్న వర్షాకాలంలో ఈగలు, దోమల బెడద పెరిగిపోయి రోగాల బారిన పడక తప్పదని ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా మంచినీటి సమస్య పరిష్కరించెందుకు మిషన్ భగీరథ నీటి సరఫరాతో పాటు, కాగ్న నది నుండి సరఫరా అయ్యో మంచినీటి పంపు మరమ్మత్తులు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే పారిశుధ్య వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు





ప్రతిభావంతుల విద్యార్థులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రోత్సాహం

**బోయిన్ పల్లి, జూన్ 01(ప్రజా జ్యోతి) :** జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే విద్యే ప్రధాన మార్గమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు సోమవారం మడ్ ఫోర్డ్ పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో మెరిట్ స్కాలర్‌షిప్‌లు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, కంటోన్మెంట్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేయడం కూడా ఆ దిశగా తీసుకున్న కీలక నిర్ణయ మని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ పేద విద్యార్థి కూడా చదువు ఆపకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతిభ కలిగిన విద్యార్థులకు మంచి కళాశాలల్లో సీట్లు పొందేలా తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ విష్ణువర్ధన్, కోఆర్డినేటర్ షెద్రక్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు, తల్లిదం ద్రులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ నిర్మాణానికి భూములను కేటాయిస్తే...

– నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూముల్లో చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది...
– సిద్ధాపూర్ భూముల్లో చెత్త డంప్ యాడ్ నిర్మాణ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం
– ఇక్కడి ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతించలేరు
– సిద్ధాపూర్ గ్రామంలో చేపట్టిన పాదయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
– చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించిన సబితా ఇంద్రారెడ్డి – చెత్త డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన చలో కలెక్టరేట్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
– పాల్గొన్న డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ









**కొత్తూర్ జూన్ 01 (ప్రజా జ్యోతి) :** సిద్ధాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని చెత్త డంపింగ్ యార్డ్ నిర్మాణ నిర్ణయం పై స్థానిక ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం అవుతాయని బాధిత గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగానే చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్,డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై సిద్ధాపూర్ గ్రామంలో గులాబీ శ్రేణులు తలపెట్టిన పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛమైన వాతావరణము ఉంటుందని,ఈ ప్రాంతానికి ఉపాధి వనరులను చూపాలే తప్పా,రోగాలను సృష్టించే చెత్త డంపింగ్ యార్డ్ ను తీసుకురావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి కేటాయించిన ఈ భూముల్లో చెత్త డంపు యార్డ్ ను ఎలా ఏర్పాటు చేస్తారని మండిపడ్డారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధి కోసం,ఈ ప్రాంత యువత కోసం ప్రభుత్వ సిద్ధాపూర్ భూముల్లో ఐటీ టవర్లను ఏర్పాటు చేయడంతో పాటు,టమాటో ప్రాసెసింగ్ యూనిట్ ను నెలకొల్పేందుకు నిర్ణయం తీసుకుంటే,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విరుద్ధంగా విలువైన భూముల్లో చెత్త డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడం దేనికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు అంటే ఇదేనా, ప్రజా పాలన అంటే ఇదేనా,పచ్చని పల్లెలను మురికి కుపంగా మారుస్తారా? రోగాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుపుతారా ? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని,ప్రజల పక్షాన పోరాటం చేస్తూ పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. ప్రాంత ప్రజల అవసరాల కోసం,యువత ఉపాధి కోసం ఐటీ టవర్లతోపాటు, కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఏ నిర్ణయాన్ని కూడా స్వీకరించేది లేదని,ప్రజల పక్షాన పోరాట, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. వేలాది మంది కార్యకర్తలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చెత్త డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, రవీందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సి ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు రాంబాల్ నాయక్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ,మాజీ జడ్పీటీసీ శ్రీలత,మాజీ మున్సిపల్ చైర్మన్లు నరేందర్,లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు మెండే కృష్ణ, పద్మా రెడ్డి,మురళీధర్ రెడ్డి,కోస్గి శ్రీనివాస్, హఫీజ్,లక్ష్మణ్ నాయక్, సిద్ధాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తులసమ్మ బాలయ్య,మహిళ నాయకురాలు రాజ్యలక్ష్మి, నాయకులు మిట్టు నాయక్,జగన్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,గోపాల్ నాయక్,వేణుగోపాల్,పెంటనోళ్ళ యాదగిరి, కడాల శ్రీశైలం,బ్యాగరీ రాజు దేశాల జైపాల్,లక్ష్మీ నరసింహా రెడ్డి,నరసింహా రెడ్డి, విఠల్,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మినారాయణ గౌడ్,రాములు,వెంకట్ నారాయణ రెడ్డి, స్థానిక సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పరిగి మున్సిపల్ కమిషనర్‌గా కే.మల్లేష్ బాధ్యతల స్వీకారం



**పరిగి, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ కమిషనర్‌గా కే.మల్లేష్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ నూతన కమీషనర్ కు పుష్ప గుచ్ఛం అందజేసి హృదయపూర్వక స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవల అందజేతలో కమిషనర్ కే. మల్లేష్ నాయకత్వంలో అధికారులు సమన్వయంతో పనిచేసి పరిగి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మున్సిపల్ పాలనలో పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులకు జీనుగా విత్తనాలు పంపిణీ




**దోమ జూన్ 01 (ప్రజా జ్యోతి) :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా మండల పరిధిలోని మోత్కూర్ రైతు వేదికలో రైతులకు జీనుగా విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ హారిక, స్థానిక సర్పంచ్ ఆనంద్ కుమార్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,గడ్డలి వెంకటయ్య, దాదుగారి మౌలాలీ రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆద్వర్యంలో బిఎల్ఏలకు ప్రత్యేక శిక్షణ శిబిరం



**పరిగి, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ (బిఎల్ఏ) ఏజెంట్లకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించిన ప్రత్యేక ట్రైనర్ల ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలి బిఎల్ఏల శిక్షణ కార్యక్రమం పరిగి నియోజకవర్గంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణలో ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణలు, బిఎల్ఏ ల బాధ్యతలు, పార్టీ తరపున చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గ పరిధిలోని 305 బూత్‌లకు చెందిన కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

శిక్షణ శిబిరం జూన్ 3వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు పరిగిలోని ఎన్‌కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

## వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం

– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూన్ 1, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో తాగునీటి సరఫరా నీటి ఒత్తిడి సమస్యలు కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు లీకేజీల నివారణ, మురుగునీటి నిర్వహణ తదితర అంశాలపై వాటర్ వర్క్స్ సీజీఎం పంకజా ఐఏఎస్ జీఎం సంతోష్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని వివిధ డివిజన్ల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే పాత పైప్‌లైన్‌ల కారణంగా తరచూ ఏర్పడుతున్న లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి సమస్యలు అధికంగా ఉన్న కాలనీలలో ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

సమావేశంలో అధికారులు నియోజకవర్గంలో కొనసాగుతున్న వాటర్ వర్క్స్ పనుల పురోగతిని వివరించగా, ప్రజల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## పర్యావరణ పరిరక్షణకు బైక్ ర్యాలీ

- అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**కొడిమ్యాల, జూన్ 01, (ప్రజాజ్యోతి) :** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో కొడిమ్యాల రేంజ్ అటవీశాఖ ఆధ్వర్యంలో మొదటిరోజు బైక్ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహించి, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ మొయినోద్దీన్,డిప్యూటీ రేంజ్ అధికారులు ముషీర్,మౌనిక, సెక్షన్ ఆఫీసర్ సుబ్బారావు,రత్నం, బీట్ ఆఫీసర్ ప్రవీణ్,అశ్విని, బేస్ క్యాంప్ సిబ్బంది మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలకు నిప్పు.. భూసారానికి ముప్పు

- పంట అవశేషాలు కాల్చితే జరిమానా
- మండల వ్యవసాయాధికారి జ్యోతి





**కొడిమ్యాల, జూన్ 01, (ప్రజాజ్యోతి) :** పంట అవశేషాల దహనం వల్ల నేల సారం దెబ్బ తినడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి జ్యోతి అన్నారు. సోమవారం మండలం లోని పూడూరు,నల్లగొండ గ్రామాల్లో నిర్వహించిన 'కేత్ బచావో' కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యకళ్లను కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువులుగా వినియోగించుకోవా లని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల నేలలోని పోషకాలు, సూక్ష్మజీవులు నశించి దిగుబడులపై ప్రభావం పడుతుందని వివరించారు. అలాగే అగ్నిప్రమాదాల ప్రమాదం కూడా పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పంట అవశేషాలను కాల్చిన వారిపై జీఓ నెం.27 ప్రకారం గ్రామ పంచాయతీలు చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం రైతులతో అవశేషాలను కాల్చబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ మేరకు గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మల్లేశం,మాళవిక, ఏఈఓలు శ్రీలత, రాజేష్, రైతులు పాల్గొన్నారు.


## బాల్య వివాహం చట్టరీత్యా నేరం గుడాటిపల్లిలో ప్రతిజ్ఞ చేసిన గ్రామస్తులు



**శంకరపట్నం. జూన్ 1 (ప్రజా జ్యోతి) :** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గుడాటిపల్లి గ్రామంలో సోమవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలురకు వివాహం చేయడం నిషేధం. బాల్య వివాహం చేసిన తల్లిదండ్రులకు, పెళ్లి చేసిన పురోహితుడికి, హాజరైన వారికి 2 ఏళ్ల వరకు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉంది.అనంతరం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా మా గ్రామంలో బాల్య వివాహాలు జరగనివ్వం. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే అధికారులకు సమాచారం ఇస్తాం. బాలికలను బాగా చదివిస్తాం. బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం అని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పుర్మ అనూష భాస్కర్ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్ సునీత, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ స్వయం సహాయక సంఘాల మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన కృష్ణవేణి స్కూల్ విద్యార్థిని గజ్జెల మృదుల

- అభినందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ




**వేములవాడ, జూన్, 1 ప్రజాజ్యోతి :** వేములవాడ కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మరోసారి తమ విద్యా ప్రతిభను చాటుకుంది. 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 586 మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థిని గజ్జెల మృదుల ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, పాఠశాలల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ విద్యార్థినిని శాలువాతో సత్కరించి అభినందించారు. మృదుల సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని, ఆమె కృషి, పట్టుదలకు తగిన ఫలితం లభించిందని తెలిపారు.విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థిని తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి సహకారం మరియు ప్రోత్సాహమే ఈ విజయానికి బలమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పాల్గొనారు..

# పైలెట్ భూసర్వేలో భారీ అవకతవకలు

### కలెక్టరేట్‌లో మాజీ సర్పంచ్ ఫిర్యాదు





**బీర్‌పూర్, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** బీర్‌పూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామంలో గతంలో నిర్వహించిన పైలెట్ భూసర్వేలో భారీ అవకతవకలు జరిగాయని ఆ గ్రామ మాజీ సర్పంచి సీపతి రమేష్ ఆరోపించారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ అబాది (గ్రామకంఠం) భూమిని కొందరు వ్యవసాయ భూమిగా చూపిస్తూ పట్టాలు పొందేందుకు కుట్రలు పన్నారని ఆయన మండిపడ్డారు. ఈ అక్రమాలపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపతి రమేష్ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన ఉమ్మడి అబాది భూమిని కొందరు రైతులు అక్రమంగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన పైలెట్ భూసర్వేను ఆసరాగా చేసుకుని, ఆ భూమిని తమ పట్టాభూమిగా నమోదు చేయించుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో అప్పటి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తో పాటు ఇతర అధికారులు కబ్జాదారులకు పూర్తిస్థాయిలో సహకరించారని ఆయన బహటంగా ఆరోపించారు.

**మాజీ సర్పంచ్ డిమాండ్లు :** వివాదాస్పద భూమిపై తక్షణమే సమగ్ర రీసర్వే నిర్వహించాలి. - ప్రభుత్వ అబాది భూమిని కబ్జాదారుల నుండి పూర్తిగా విడిపించాలి. - భూమిని కబ్జా చేసిన వారిపై, వారికి సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. - బాధితులకు, గ్రామానికి తగిన న్యాయం చేయాలి. ఈ మేరకు సమస్యను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ

### జెండా ఊపి ప్రారంభించిన డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 1 ప్రజా జ్యోతి :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఆసుపత్రి ఆవరణ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వరకు చేపట్టిన ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం, ధూమపానం కారణంగా క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితి త్తుల వ్యాధులు వంటి అనేక ప్రాణాంతక రోగాలు వచ్చే ప్రమాదం ఉంద న్నారు. ప్రజల్లో పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగా హన పెంపొందించేందుకు, పొగాకు నియంత్రణ చర్యలను బలోపేతం చేయడానికి ప్రతి ఏడాది మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన 2026 సంవత్సరపు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ థీమ్ "ఆకర్షణను బహిర్గతం చేయడం: నికోటిన్ మరియు పొగాకు వ్యసనాన్ని ఎదుర్కోవడం" అని పేర్కొన్నారు. కోప్టా-2003 చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాల్లో ధూమపానం చేస్తే రూ.200 నుంచి రూ.10,000 వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజమౌళి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజగోపాల్, కార్యవర్గ సభ్యుడు వి. శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ సౌమ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు టి. రాజేశ్, మధుసూదన్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యధిక మొక్కజొన్న కొనుగోలు కేంద్రంగా చొప్పదండి

- మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్



**చొప్పదండి, జూన్ 1 (ప్రజాజ్యోతి) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం రైతన్నల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రైతుల కష్టం తీర్చడమే ధ్యేయంగా ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని, ఆయన చొరవతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రాష్ట్రంలోనే అత్యధిక మక్కల కొనుగోలు కేంద్రంగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ కొనియాడారు.రాష్ట్రం మొత్తం మీద మూడు కేంద్రాలకు మాత్రమే అనుమతి ఉంటే, చొప్పదండి కేంద్రానికి ప్రత్యేకంగా అనుమతి ఇప్పించి తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా రాత్రింబవళ్లు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, రైతులకు ఒక్క పైసా కూడా నష్టం రాకూడదని ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారని చైర్మన్ తెలిపారు. రైతుల అభ్యర్థన మేరకు మక్కల కొనుగోలు కేంద్రాన్ని వారం రోజులలో ఏర్పాటు చేస్తాను అని ఇచ్చిన హామీని, కేవలం 24 గంటల్లోనే అమలు చేసి చూపారు. పంట అమ్ముకోవడానికి రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, రాత్రికి రాత్రే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి అనుమతులు సాధించడం ఆయనకు రైతులపై ఉన్న ప్రత్యేక ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలో ఏకైక మక్కల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించడం,రైతుల పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంకితభావాన్ని, చిత్తశుద్ధిని చాటిచెబుతోంది. ఇప్పటికే చొప్పదండి మార్కెట్‌లో 50,000 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించామన్నారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల రైతన్నలకు మొక్కజొన్న అమ్ముకోవడానికి అధిక మద్దతు ధర కల్పించారు.

మొక్కజొన్న రైతులకు క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధరతో చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల రైతులకు ఎంతో లాభం చేకూరింది. పెద్ద ఎత్తున మక్కలు కొనుగోలుతో లారీల కొరత ఉండడంతో ఎమ్మెల్యే స్వయంగా పై అధికారులతో మాట్లాడి, వర్షం వస్తే రైతుల పంట తడిసిపోతుందనే ఆవేదనతో పంట నిల్వ ఉంచుకోవడానికి రెండు గోదాములను యుద్ధప్రాతిపదికన ఏర్పాటుచేసి నిజమైన రైతు బాంధవుడిగా నిలిచారని పేర్కొన్నారు. రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు కొనుగోళ్లను పర్యవేక్షిస్తూ, రైతులతో మమేకమవుతూ, వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్న ఏకైక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని అన్నారు. దళారుల బెడద లేకుండా, తూకంలో మోసం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని రైతుకు పూర్తి న్యాయం చేకూరుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. "రైతులకోసం ఎల్లప్పుడూ అండగా ఉంటాను. రైతుల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం. చొప్పదండి నియోజకవర్గ రైతుల కళ్లలో ఆనందం చూడటమే నా తపన. రైతు కుటుంబంలో పుట్టిన బిడ్డగా రైతు కష్టం నాకు తెలుసు" అని ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా పేర్కొన్నట్లు మార్కెట్ చైర్మన్ తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని, రైతుల కష్టం తీర్చే నాయకుడిగా ఎమ్మెల్యే సత్యం నిలిచారని ప్రశంసించారు.

# మే నెలలో ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్టుల మెరుగైన పనితీరు

- లక్ష్యాలకు మించి బొగ్గు ఉత్పత్తి..






**రామగిరి, జూన్ 01 (ప్రజాజ్యోతి) :**

సింగరేణి రామగుండం-3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్టులు మే నెలలో నిర్దేశిత లక్ష్యాలకు మించి బొగ్గు ఉత్పత్తి సాధించి మెరుగైన పనితీరు కనబరిచాయి. ఈ మేరకు ఆయా ఏరియాల జనరల్ మేనేజర్లు సోమవారం ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించారు. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం, మే నెలలో 3.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 3.68 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 115 శాతం లక్ష్య సాధన నమోదైంది. అలాగే 33.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ వెలికితీత లక్ష్యానికి గాను 33.78 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 101 శాతం పురోగతి నమోదు చేశారు. ఇదే కాలంలో 5.76 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశారు. గనుల వారీగా పరిశీలిస్తే, ఓసీపీ-1 గనిలో 0.45 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.26 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 280 శాతం లక్ష్య సాధన నమోదు చేయగా, ఓసీపీ-2 గనిలో 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.42 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 88 శాతం లక్ష్యాన్ని చేరుకుంది. ఓసీపీ-1లో అధిక ఉత్పత్తి కారణంగా మొత్తం ఏరియా లక్ష్యాన్ని మించి ఫలితాలు సాధించగలిగింది. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వెల్లడించిన వివరాల ప్రకారం, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్‌కు మే నెలలో నిర్దేశించిన 0.16 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.17 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి లక్ష్యాన్ని అధిగమించింది.

**రానున్న వర్షాకాలానికి ముందస్తు ప్రణాళికలు అవసరం :**

మే నెల ఉత్పత్తి ఫలితాలు సింగరేణి గనుల్లో ఉత్పాదకత పెరుగుతున్న సంకేతాలను ఇస్తుండగా, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రతా ప్రమాణాలు, ముందస్తు జాగ్రత్తలు కచ్చితంగా పాటించాలని జనరల్ మేనేజర్లు సూచిం చారు. ఉద్యోగులంతా బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# గంభీరావుపేట డిగ్రీ కళాశాలకు జాతీయ స్థాయి అవార్డును అందుకున్న ప్రిన్సిపాల్ వి విజయలక్ష్మి

**గంభీరావుపేట జూన్ 1 (ప్రజా జ్యోతి) :** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలకు సోమవారం రోజున అనగా పర్యావరణ పరిరక్షణ హరిత కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి గ్లోబల్ పీస్ ఆడిటోరియం గచ్చిబౌలిలో జరిగిన జాతీయస్థాయి అవార్డు ప్రధాన ఉత్సవంలో ప్లాటినం క్యాంపస్ పార్టనర్-2026 జాతీయస్థాయి అవార్డు ప్రిన్సిపాల్ అందుకోవడం జరిగింది.ఈ జాతీయ స్థాయి అవార్డును రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ వారు కళాశాలలో పాటిస్తున్న పర్యావరణ పరిరక్షణ, పర్యావరణఅనుకూలత, నీటి సంరక్షణ, మొక్కల పెంపకం విధానాలను అవలంబించిన పద్ధతులకు గాను కళాశాలకు ఈ అవార్డు ప్రధాన చేయడం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట జాతీయస్థాయిలో 44 స్థానం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి స్థానం దక్కినందుకు ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు.ఈ అవార్డు రావడానికి కీలక పాత్ర పోషించిన బాటని అధ్యాపకులు సూచరణ్ ను అభినందించారు. ఈ కార్యక్రమానికి జువాలజీ అధ్యాపకులు డాక్టర్.కె. వి.బిక్షమయ్య విద్యార్థులు సామల్ల సంపత్, రాచర్ల హర్షిత తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.




## ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



**కొడిమ్యాల, జూన్ 01,(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రథమ సంవత్సరం ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పూజం గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం కళాశాల ప్రారంభమైన తొలి రోజునే పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వేణు,నాంపల్లి,జైపాల్ రెడ్డి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణ రెడ్డి, జయశీల, అనిల్ కుమార్, తిరుపతి, నర్సయ్య, సుమన్, భాస్కర్, శ్యామ్ కుమార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## హామీ ఇచ్చి.. 24 గంటల్లోనే బోరు

- బోరు ప్రారంభించిన కోనాపూర్ గ్రామస్తులు
- ఎమ్మెల్యేకు గౌడ సంఘం సభ్యుల కృతజ్ఞతలు



**కొడిమ్యాల, జూన్ 01,(ప్రజాజ్యోతి) :** మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై 2 వేలకుపైగా ఈత చెట్లు దగ్ధమైన విషయం తెలిసిందే. ఈతవన పునరుద్ధరణకు బోరు సౌకర్యం కల్పించాలని గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కోరగా ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల్లోనే బోరు మోటారు ఏర్పాటు చేయించారు.సోమవారం గ్రామస్తులు బోరును ప్రారంభించి ఈతవన పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కష్టకాలంలో అండగా నిలిచి హామీని నిలబెట్టుకున్నందుకు గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## గంభీరావుపేట నూతన ఎస్సైగా సిహెచ్ శ్రీకాంత్



**గంభీరావుపేట జూన్ 1 (ప్రజా జ్యోతి) :** గంభీరావుపేట మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై పి. అనిల్ కుమార్ సాధారణ బదిలీలో భాగంగా సిరిసిల్ల సీసీఎస్ కు బదిలీపై వెళ్లగా, సిరిసిల్ల నుండి ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. గంభీరావుపేట నూతన ఎస్సై గా బాధ్యతలు తీసుకొని. వారు మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మండలంలో శాంతిభద్రతల తోపాటు ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, బైక్ నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు.

## రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలు అందించాలి

- నాణ్యతతో పనులు.. గడువులోగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**సుల్తానాబాద్, జూన్ 1 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు అనుగుణంగా రైతులకు నాణ్యమైన మొక్కలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సుల్తానాబాద్, ఎలిగేడు మండలాల్లో పర్యటించిన ఆయన ఆయిల్‌పామ్ నర్సరీలు, ప్రభుత్వ భూములు, యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. సుల్తా నాబాద్ మండలంలోని రెబ్బల్‌దేవ్‌పల్లి గ్రామంలో 48 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ ప్రైమరీ, సెకండరీ నర్సరీలను కలెక్టర్ సందర్శించారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతుల అవసరాలకు అనుగుణంగా మొక్కల ఉత్పత్తి చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం 20 వేల మొక్కలు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరిం చగా, వెయ్యి ఎకరాల సాగుకు సరిపడా మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గతంలో ఇతర జిల్లాలకు పంపిన 40 వేల మొక్కలను తిరిగి తీసుకొస్తున్న విషయాన్ని కూడా అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లి పరిధిలోని ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్, మండలంలోని ప్రభుత్వ భూముల పూర్తి వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. భూముల పరిరక్షణ, వినియో గంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలిం చిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశిం చిన ప్రమాణాలకు అనుగు ణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధి కారులకు సూచించారు. నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో హార్టి కల్చర్ అధికారులు ఎస్.మహేష్, జ్యోతి, తిరుమల ఆయిల్‌పామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశ్ కళ్యాణ్ కర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జంగాల కుటుంబానికి
# మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పరామర్శ

**సత్తుపల్లి జూన్01(ప్రజా జ్యోతి)**
కాకర్లపల్లి రోడ్‌లో గల జంగాల నాగేశ్వరరావు వారి మాతృమూర్తి సీతారత్నం గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందినారు. సోమవారం ఆమె మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్ళి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సనుభూతి వ్యక్తం చేసి, ధైర్యంగా ఉండాలని ఓదార్పు ఇచ్చారు. వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్,



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చలసాని సాంబశివరావు,చల్లగుండ్ల నరసింహారావు కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

## బండి వెంకటేశ్వర్లు
# పార్థివాదేహానికి నివాళులు అర్పించిన లింగాల

**చింతకాని జూన్ 01 ప్రజాజ్యోతి**
మండలం తిర్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ బండి రమాదేవి (రామారావు) మామ బండి వెంకటేశ్వర్లు హటన్మరణం చెందిన విషయం తెలుసుకున్న జడ్పీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి లింగాల కమల్ రాజు ఆ గ్రామానికి వెళ్లి వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం తన సొంత ఇంటి స్థలం ఇచ్చి గ్రామ పంచాయతీ భవనం నిర్మించడానికి సహకరించారు అన్నారు గ్రామ అభివృద్ధి లో వారి కుటుంబం పాత్ర మరవలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మంకెన. రమేష్ బొడ్డు,వెంకట రామారావు గురజాల హనుమంత రావు వంకాయలపాటి



లచ్చయ్య గడ్డం శ్రీనువాసరావు సర్పంచ్ కొండూరు పరిశుద్ధ రావు మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ మదార్ నరసింహ రావు, యువజన నాయకులు కోపూరి నవీన్, మీరా సాహెబ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల
# నృత్య ప్రదర్శన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జూన్01(ప్రజా జ్యోతి)**
పట్టణంలోని స్టెప్ అప్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో,స్థానిక కళాభారతలో నృత్య ప్రదర్శన పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలను పరిశీలించేందుకు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై పరిశీలించారు. పోటీలు అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాన్స్ అకాడమీలో మణి వేసవి దృష్ట్యా చిన్నారులకు మంచిగా డాన్స్ నేర్పించడం అభినందనీయమని, దీని ద్వారా పిల్లలు



బయటికి వెళ్లకుండా ఉంటారని, వాళ్లలో ఉన్న నైపుణ్యం కూడా వృద్ధి చెందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, చిన్నారులు,తల్లిదండ్రులు ఉన్నారు.

# బోనకల్ తహసిల్దార్‌గా సిహెచ్ సుధాకర్ బాధ్యతలు

**బోనకల్, జూన్ 1 (ప్రజా జ్యోతి):**
బోనకల్ మండల తాహసిల్దార్ గా చల్లూరి సుధాకర్ సోమవారం అధికార బాధ్యతలు స్వీకరించారు. గతంలో బోనకల్ తాహసిల్దారు గా విధులు నిర్వహించిన మద్దెల రమాదేవి పదోన్నతి పై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా నల్గొండకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కామేపల్లి మండలంలో తాహసిల్దారు గా విధులు నిర్వహిస్తున్న చల్లూరి సుధాకర్ బదిలీపై బోనకల్ కు వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ కు నాయబ్ తాహసిల్దార్ అజ్మీరా లక్ష్మణ్, గిర్దావర్ జంగం గూడెం మైథిలి , తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ... తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మండల ప్రజలకు సంపూర్ణమైన సేవలు అందించడమే తన లక్ష్యం అన్నారు. కావున వివిధ రాజకీయ పార్టీల నాయకులు , మండల ప్రజలు తమకు సహకరించాలని కోరారు.



## విఏఓల సమస్యలపై
# ప్రభుత్వం వెంటనే స్పందించాలి

– సిఐటియు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ డిమాండ్

**బోనకల్, జూన్ 1(ప్రజా జ్యోతి):**
గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు కనీస వేతనం ఉద్యోగ భద్రత ఆరోగ్య భీమా సీసీలు పదోన్నతి పలు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మ ధీర డివిజన్ కార్యదర్శి మరీదు పుల్లయ్య, సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గుగులోతు నరేష్ ,మండల అధ్యక్షులు బోయినపల్లి దివ్య డిమాండ్ చేశారు. గ్రామదీపికల పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బోనకల్ మండల తాహసిల్దార్ ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షకు సిఐటియు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సంఘీభావం తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే గ్రామ దీపికల కు కనీస వేతనం ఉద్యోగ భద్రత పలు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు



కాలేదని ఆయన విమర్శించారు. గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో గ్రామ దీపికల ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే కాసిం, కొత్తపల్లి నాగయ్య, కొత్తపల్లి నారాయణ, గ్రామ దీపికల మండల కార్యదర్శి దారెల్లి విజయ, కోశాధికారి ఎస్కే మేరా బి ,ఉపాధ్యక్షులుగా చేబ్రోలు ఉష ,సహాయ కార్యదర్శిగా తోటపల్లి ప్రమీల సీనియర్ నాయకులు ప్రసూనంబ, బలగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో రామిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నేత

**వైరా జూన్ 1 ప్రజాజ్యోతి**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డుకు చెందిన భవన కార్మికుడిగా పనిచేస్తున్న రామిశెట్టి శ్రీనివాసరావు గత నెలలో వడదెబ్బ తగిలి అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే, ఆయన దశదిన కర్మకి తెలంగాణ రక్షణ సమితి టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవరపు జగదీష్ హాజరై శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. టిఆర్ఎస్ పార్టీ అన్ని విధాల మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఆయన కుమారుడు రామ్ శెట్టి ఉపేంద్ర తో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు ఆయనతోపాటు టిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.



# మూగజీవుల పాలిట ఆపద్బాంధవుడు బెజ్జంకి శ్రీనివాస్

- 12 ఏళ్లుగా కొనసాగుతున్న నిరంతర సేవలు
- గడచిన 12 సంవత్సరాలుగా ఎలాంటి స్వార్థం లేకుండా,
- మూగజీవుల సంరక్షణే ధ్యేయంగా సేవలందిస్తున్న సామాజిక కార్యకర్త బెజ్జంకి శ్రీనివాస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
మూగజీవుల పాలిటి ఆపద్బాంధవుడు బెజ్జంకి శ్రీనివాస్ గడిచిన 12 ఏళ్లుగా కొనసాగుతున్న నిరంతర సేవలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. సమాజంలో మనుషుల కోసం ఆలోచించే మనుషులు ఎందరో ఉన్నా, నోరు లేని జీవుల ఆకలి,ఆర్తనాదాలను గుర్తించి వాటి కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రీనివాస్ సేవలు ఎంతో అభినందనీయం. శ్రీనివాస్ చేపడుతున్న సేవా కార్యక్రమాల వివరాలు,సమాజానికి ఆయన చేస్తున్న విజ్ఞప్తి

**ఫంక్షన్ హాళ్లలో అన్నం వృథా చేయకండి: శ్రీనివాస్ పిలుపు**

వివాహాలు, శుభకార్యాలు జరిగే ఫంక్షన్ హాళ్లలో టన్నుల కొద్దీ ఆహారం వృథాగా పారేయడంపై శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మిగిలిపోయిన అన్నాన్ని పారేయకుండా, ఆకలితో అలమటించే మూగజీవులకు (వీధి కుక్కలు, పశువులు) అందిస్తే వాటి ఆకలి తీరుతుందని ఆయన కోరుతున్నారు. నిర్వాహకులు,ప్రజలు స్పందించి వృథా ఆహారాన్ని తమకు అందిస్తే, వాటిని సేకరించి జంతువులకు తినిపించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వీధి సునకాలకు ఉచిత ఆపరేషన్లు వీధి కుక్కల సంఖ్య అదుపు తప్పకుండా, అలాగే అవి అనారోగ్యాల బారిన పడకుండా శ్రీనివాస్ తన స్వంత ఖర్చులతో,స్వయం సేవలో భాగంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అనుభవజ్ఞులైన వెటర్నరీ (పశువైద్య) డాక్టర్లను సంప్రదించి,వీధి సునకాలకు సురక్షితంగా ఆపరేషన్లు (కుటుంబ నియంత్రణ మరియు ఆరోగ్య



చికిత్సలు) చేయిస్తున్నారు. దీనివల్ల స్థానికులకు వీధి కుక్కల సమస్య తగ్గడమే కాకుండా,జంతువుల ఆరోగ్యం కూడా మెరుగవుతోంది. ఎండ తీవ్రతకు ఎండకుండా నీటి తొట్ల ఏర్పాటు మూగజీవుల పట్ల ప్రేమ, దయ ఉన్న తోటి వ్యక్తులను,స్నేహితులను సమకూర్చుకుని శ్రీనివాస్ ఒక బృందంగా ఏర్పడ్డారు. వేసవి కాలంలో మరియు సాధారణ రోజుల్లో పక్షులు, జంతువులు తాగునీరు లేక అల్లాడకూడదనే ఉద్దేశంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో నీటి తొట్లను (వాటర్ ట్యాబ్స్ ) ఏర్పాటు చేస్తున్నారు. ఈ నీటి తొట్లలో ప్రతిరోజూ స్వచ్ఛమైన నీటిని నింపుతూ,మూగజీవుల దాహార్తిని తీరుస్తున్నారు.

**బెజ్జంకి శ్రీనివాస్ సందేశం:**




"సృష్టిలో ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది. నోరు లేని జీవులపై జాలి చూపించడం మన బాధ్యత. ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు అన్నాన్ని వృథా చేయకుండా మాకు సహకరించాలని, అలాగే ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు పక్షులు, జంతువుల కోసం కొద్దిగా నీటిని ఉంచాలని ప్రార్థిస్తున్నాను. పన్నెండేళ్లుగా ఎన్నో అవరోధాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా మూగజీవుల సేవలో తరిస్తున్న బెజ్జంకి శ్రీనివాస్ ని స్థానిక ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు అభినందిస్తున్నాయి. ఆయన చేస్తున్న ఈ బృహత్తర కార్యానికి ప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పియం బ్రదర్స్ ఆసుపత్రిపై కొత్త వివాదం

- ప్రాణాలు కాపాడేందుకు కాలు తొలగించారా...?
- లేక నిర్లక్ష్యంతో ఆ పరిస్థితి తెచ్చారా..?
- గొప్పలకు పోయి బోర్లా పడ్డ పి.యం. బ్రదర్స్ ఆసుపత్రి తీరు..?
- కాలు తొలగించినది మీ ఆసుపత్రేనా..? హైదరాబాద్ వైద్యులా..?
- 18 రోజుల తర్వాత రోగిని తరలించి చేతులు దులుపుకున్న వైనంపై ప్రశ్నలు
- అత్యవసర చికిత్స పక్కన పెట్టి మూడు శస్త్రచికిత్సలు ఎందుకు..?
- లక్షల రూపాయలు ఖర్చు చేయించి చివరకు వికలాంగుడిగా మార్చారన్న బాధితుల ఆరోపణలు
- ఇరుకు భవనంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణకు అనుమతులు ఎలా..?
- డిఎండిహెచ్ఓ సమగ్ర విచారణ చేపట్టాలని బాధితుల డిమాండ్




**కొత్తగూడెం, జూన్ 1 ( ప్రజాజ్యోతి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ లోని పి.యం. బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చుట్టూ వివాదాలు మరింత ముదురుతున్నాయి. ఇటీవల ఇల్లందు ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయుడు భూనోత్ నరేష్ చికిత్స విషయంలో బాధిత కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా తాజాగా ఆసుపత్రి యాజమాన్యం విడుదల చేసిన వివరణ మరిన్ని ప్రశ్నలకు


MAY 31, 2025 MEDICAL WARRIERS ఆరోగ్యం 05
ఘోర రైలు ప్రమాదంలో గాయపడిన యువకుడికి
PM Brothers Hospitalలో పునర్జన్మ,
ప్రాణాలను కాపాడేందుకు కాలును తొలగించిన వైద్యులు
P+M BROTHERS 24x7 040-XXXX XXXX

దారితీస్తోంది. రోగి ప్రాణాలను కాపాడేందుకు కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అత్యవసర పరిస్థితుల్లో పలు శస్త్రచికిత్సలు నిర్వహించి బాధితుడిని కాపాడేందుకు ప్రయత్నించామని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటున్నాయి. ఆసుపత్రికి సంబంధించిన కీలక వ్యక్తి ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా పలువురికి చేరవేయడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే ప్రకటనపై బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రోగి ప్రాణాలను కాపాడేందుకు కాలు తొలగించాల్సి వచ్చిందంటే ఆ నిర్ణయం తీసుకుని కాలు తొలగించినది మీ ఆసుపత్రేనా..? లేక హైదరాబాద్‌లోని వైద్యులా..? అని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ కాలు తొలగించడం తప్పనిసరి అయితే 18 రోజుల పాటు ఆసుపత్రిలో ఉంచి లక్షల రూపాయలు ఖర్చు చేయించిన తర్వాత ఎందుకు ఇతర ఆసుపత్రులకు తరలించారని పి.యం. బ్రదర్స్ వైద్యులను నిలదీస్తున్నారు. పి.యం. బ్రదర్స్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే నరేష్ కాలు కోల్పోయాడని బాధితులు ఇప్పటికే ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం రైలు ప్రమాదం అనంతరం నరేష్‌ను చుంచుపల్లి మండలం విద్యానగర్ పరిధిలోని పి.యం. బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించి సుమారు 18 రోజుల పాటు చికిత్స అందించారు. ఈ కాలంలో మూడు శస్త్రచికిత్సలు నిర్వహించారని రూ.5 లక్షలకు పైగా ఖర్చు చేయించారని చెబుతున్నారు. అయినప్పటికీ చివరకు పరిస్థితి విషమించిందని చెబుతూ విజయవాడకు, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారని పేర్కొంటున్నారు. హైదరాబాద్‌లోని వైద్యులు పరిస్థితిని పరిశీలించిన అనంతరం కాలును తొలగించాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. సకాలంలో పి.యం. బ్రదర్స్ ఆసుపత్రి వైద్యులు సరైన నిర్ణయం తీసుకుని ఉంటే తమ కుటుంబ పెద్ద కాలు కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాలు కాపాడేందుకు కాలు తొలగించారా...? లేక నిర్లక్ష్యంతో ఆ పరిస్థితి తెచ్చారా..?**



రోగి పరిస్థితి తీవ్రంగా ఉందని ప్రాణాలు కాపాడేందుకే కాలు తొలగించాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడిందని ఆసుపత్రి యాజమాన్యం సరైన నిర్ణయం తీసుకున్నట్లుగా అబద్ధపు ప్రకటనలు చెబుతున్న నేపథ్యంలో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాలు తొలగించడం అనివార్యమని ముందుగానే గుర్తించి ఉంటే సుమారు 18 రోజుల పాటు ఆసుపత్రిలో ఎందుకు ఉంచారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ 18 రోజుల కాలంలో నిర్వహించిన మూడు శస్త్రచికిత్సల అవసరం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేయించిన అనంతరం మాత్రమే ఇతర ఆసుపత్రులకు ఎందుకు తరలించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చివరకు హైదరాబాద్‌లో కాలును తొలగించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. రోగి ప్రాణాలు కాపాడాలనే ఉద్దేశంతో పి.ఎం. బ్రదర్స్ సరైన వైద్యం నిర్వహించి ఉంటే నరేష్‌కు కాలు తొలగించే పరిస్థితి వచ్చేది కాదని బాధితులు ఆరోపిస్తున్నారు. జరిగిన నష్టానికి సమాధానం చెప్పకుండా బూటకపు మాటలతో ప్రజలను నమ్మించేందుకు తప్పుడు ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అంటూ పలువురు విమర్శిస్తున్నారు. రోగి కాలు తొలగించిన ఘటనలో వైద్య నిర్లక్ష్యం ఉందా...? బాధితుల వద్ద సొమ్ము దోచుకునేందుకే అత్యవసర శస్త్రచికిత్సకు బదులుగా ఇతర శస్త్రచికిత్సలు చేయడం వెనుక కారణాలు ఏమిటో అనే విషయాన్ని అధికారులు నిష్పక్షపాతంగా తేల్చాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.




**ఇరుకు భవనంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అనుమతి ఎలా..?**

ఇప్పటికే పలు వివాదాల్లో నిలిచిన ఈ ఆసుపత్రి మౌలిక సదుపాయాలపైనా స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి అవసరమైన ప్రమాణాలు, అత్యవసర వైద్య సదుపాయాలు, నిపుణుల సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. కనీసం అంబులెన్స్ నిలిపేందుకు సరైన స్థలం కూడా లేదని ఆరోపిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువులు సేదతీరేందుకు కూడా తగిన స్థలం లేదని వాహనాల పార్కింగ్ సౌకర్యం కూడా లేదని ప్రశ్నిస్తున్నారు. ఇన్ని లోపాలు ఉన్న చోట మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణకు అనుమతులు ఎలా మంజూరు చేశారో జిల్లా అధికారులే చెప్పాలని అంటున్నారు. ఆసుపత్రిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత శాఖలు విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

**డిఎండిహెచ్ఓ గారు... సమగ్ర విచారణ చేపట్టండి..!**

ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశం కావడంతో ఈ వ్యవహారాన్ని సాధారణ ఫిర్యాదుగా కాకుండా వైద్య నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీ ద్వారా విచారణ జరపాలని ప్రజా సంఘాలు, బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. చికిత్స రికార్డులు, శస్త్రచికిత్సల వివరాలు, రిఫరల్‌కు దారితీసిన కారణాలు, వైద్యుల నిర్ణయాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు వెలికితీసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## రాయికోడ్‌లో అర్ధరాత్రి కిరాణా దుకాణంలో చోరీ

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: రాయికోడ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కూత దూరంలో ఓ కిరాణా దుకాణంలో అర్ధరాత్రి చోరీ జరిగిన





ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. దుండగులు దుకాణం వెనుక భాగంలోని రేకును తొలగించి లోపలికి ప్రవేశించి నగదు, సిగరెట్ ప్యాకెట్లను అపహరించినట్లు షాప్ నిర్వాహకుడు తెలిపారు.
షాపు నిర్వాహకుడు కథనం ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దుకాణం వెనుక వైపున ఉన్న రేకును తొలగించి లోపలికి ప్రవేశించారు. అనంతరం కౌంటర్‌లో ఉన్న సుమారు రూ.ఏడు వేల నగదుతో పాటు పెద్ద మొత్తంలో సిగరెట్ ప్యాకెట్లు మరియు ఇతర వస్తువులు చోరీ చేసి పరారయ్యారు. సోమవారం ఉదయం దుకాణం తెరవడానికి వచ్చిన యజమాని గమనించి లోపల పరిశీలించగా నగదు, సరుకులు కనిపించకపోవడంతో చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న కూత దూరంలో దుకాణంలోనే చోరీ జరగడం వ్యాపార వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. రాత్రి వేళల్లో మరింత పటిష్టమైన పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని స్థానిక వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ సెల్లార్ పై చర్యలు తీసుకోవాలి



రంగారెడ్డి జూన్ 1( ప్రజా జ్యోతి): అక్రమ సెల్లార్, ఇంటి పర్మిషన్ తో కమర్షియల్ నిర్మాణం చేపడుతున్న భవనంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం టి ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ నరసింహ మాదిగ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనసురాబాద్ డివిజన్ పెద్ద అంబర్పేట్ సర్కిల్ పరిధిలో రోడ్ నెంబర్ -1 , సూర్యోదయ నగర్ కాలనీ లో 175 గజాలను అక్రమ సెల్లార్ నిర్మాణం, ఇంటి పర్మిషన్ తో కమర్షియల్ నడుపుతున్నాడని, ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకుండా రెస్టారెంట్ ను కొనసాగిస్తున్నాడని ఆ బిల్డింగ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిబ్రవరి నెలలో ఇదే విషయంపై డిప్యూటీ కమిషనర్, ఏప్రిల్ నెలలో ఏం ఏం సి కమిషనర్ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

**పేచీ కేవలం అక్కడి నాయకులతోనే**

**ఇక్కడ వేలు పెడతా.. గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం**

**పవన్ కళ్యాణ్‌కు టీఆర్ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక**

హైదరాబాద్,జూన్1(ప్రజాజ్యోతి): ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకులతోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ అన్నారు. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడు మళ్లీ ఏర్పడిందని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో టీజీ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని కవిత అన్నారు. టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నా మని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళు రాలుతాయని అన్నారు. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

# ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



మూడవపేజీ తరువాయి..

సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం. కొత్తగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఈ వేదిక నుంచే మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. కాళేశ్వరంలో పెట్టిన రూ. లక్ష కోట్లు గోదావరిలో



కలిసిపోయాయి. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాశాను. అయినా అక్కడి నుంచి స్పందన లేదు. తెలంగాణ సీఎం అంటే మహారాష్ట్ర సీఎంకు ఎందుకుంత చిన్నచూపు అని అన్నారు. సమస్య పరిష్కరించడానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని మరోమారు డిమాండ చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం తెలంగాణలోని 7 గ్రామాలను ఏపీలో కలపలేదా? తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు కలిగే నష్టాన్ని భరిస్తాం. మహారాష్ట్ర నుంచి 2వేల ఎకరాలు మాత్రమే అడుగుతున్నాం అని అన్నారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇండ్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కొమురం భీం జిల్లాలో పర్యటించిన సీఎం.. కోలామ్ ఆదివాసీ బిడ్డల ఇందిరమ్మ గృహప్రవేశాలు చేయించారు. కొత్తగూడలో 25 ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాల సందర్భంగా.. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్ల గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. కోలామ్ ఆదివాసీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన విషయం తెలిసిందే. గృహ ప్రవేశం సందర్భంగా కొత్త ఇందిరమ్మ ఇంట్లో ఆదివాసీలతో కలిసి ఇప్పపువ్వు లడ్డు తిన్నారు సీఎం. గృహ ప్రవేశం సందర్భంగా ఆడబిడ్డలకు పట్టు బట్టలు అందించారు.. ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రూ.112.14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. చింతల మానేపల్లిలో 132/3 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 18 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున మొదటి విడత 4 లక్షల 50 వేల ఇండ్లు ఇచ్చాం అని సిఎం అన్నారు. ఆ లెక్కన ఇస్తే గూడేలలో ఉన్న ఆదివాసీలకు అందరికీ ఇవ్వలేమనే అభ్యర్థన వచ్చిందని, అందుకే ఆదివాసీ ప్రాంతానికి, గూడేలలో ఉన్న ఆదివాసీలు నివసించే ప్రాంతంలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఇచ్చిన 4 లక్షల 500 ఇండ్లు కాకుండా.. గూడేలకు ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మళ్లీ కొత్త సంకల్పం తీసుకుంటున్నాం. రాష్ట్రం మొత్తం లో ప్రారంభించే ఇండ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మళ్లీ అదనంగా రెండున్నర లక్షల ఇండ్లు ఇచ్చేందుకు ఈ ప్రాంతంనుంచే శ్రీకారం చుడుతున్నాం అన్నారు. లక్షల 50 వేల ఇండ్లకు అదనంగా రెండో విడతలో మరో రెండు లక్షల ఇండ్లు ఇస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత ఆదివాసీ గూడేలలో గుడెసెల్లో ఉన్నోళ్లకు, లంబాడీ తండాల్లో ఉన్న గుడిసెల్లో ఉన్న వాళ్లకే ఇండ్లు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 62లక్షల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశాం. మొత్తం 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. జూన్ 15 నాటికి ఈ కొనుగోళ్లు పూర్తవుతాయి. మేం సేకరించిన వడ్లు, మక్కలు, జొన్నలను కేంద్రం కొనాలి. దీనికి కిషన్‌రెడ్డి సహకారం అందించాలి. వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధం చేస్తాం అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

## నదీజలాలపై రాజీలేకుండా చూడాలి



మూడవపేజీ తరువాయి..

నెలకొనేలా ఉన్నందున అంతరాష్ట్రజలాల్లో ప్రోరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందిం చాలని సీఎం నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సోమవారం సమీక్షనిర్వహించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జలవిద్యుదత్పత్తికే మహారాష్ట్రవినియోగిస్తోందని... ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీస్ రామకృష్ణారావును



సీఎం ఆదేశించారు. గోదావరినది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని... అయితే ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. గతంలోకడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సీఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికితెలియజేశారు. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలు, నివేదికల ఆధారంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, పంట రకాల సాగుపై రైతులకు రైతు వేదికల నుంచి అవగాహనకల్పించాలని సీఎం సూచించారు. ఈ విషయంలో ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియోలను ప్రదర్శించాలని సీఎం తెలిపారు. టీవీ ఛానెళ్లలోనూ ఇందుకు సంబంధించిన ప్రసారాలు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంటలసాగుతో పాటు అవసరమైనవిత్తనాలు, ఎరువుల సరఫరాలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా అంతా తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతేడాది వరదల సమయంలో కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినసమయంలో ఇచ్చిన హామీల అమలుపై అధికారులనుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నాడు ఇచ్చిన హామీలు.. వాటి ప్రస్తుతపరిస్థితి.. ఏవైనా నెరవేరకుంటే అందుకు కారణాలతో తనకు నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. హామీల అమలులో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తుల సమయంలో విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం సూచించారు. వడగాలులు, వరదల సమయంలోప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోయినప్పుడువెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు. వరదలసమయంలోదెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, కూలిన వంతెనల స్థానంలో నూతనవంతెనల నిర్మాణం, ఇతరపనులకువిపత్తునిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వ్యయం చేయాలని సీఎం సూచించారు. క్యూర్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వర్షాకాలంలో రోడ్ పైవరద నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నీరు నిలిచే 141ప్రదేశాలను గుర్తించి వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని గతంలో నిర్ణయించామని, వాటి పురోగతిపైముఖ్యమంత్రిఅధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే11వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పూర్తి చేశామని, మిగతా వాటి పనులుకొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ పనులుయుద్ధప్రాతిపదికన చేపట్టాలని.. వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీనియర్ అధికారి జయేశ్రంజన్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలో సమస్యలపరిష్కారానికి మూగ్గురుకమిషనర్లు, మూడు నగరాల పోలీస్ కమిషనర్లుసమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు. వర్షాభావపరిస్థితులునెలకొన్నాహైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో ఏ ప్రాంతాలోనూ తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు. పరిస్థితికితగినట్లు తాగు నీరు, విద్యుదుత్పత్తి, సాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు నీటి కేటాయింపులు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ వర్షాకాలానికి అవసరమైన సామగ్రిని ముందుగానే సమీకరించుకోవాలని సీఎం సూచించారు. గాలిదుమ్ములు, భారీ వర్షాలతోట్రాన్స్‌ఫార్మర్లుదెబ్బతిన్నపుడు, లైన్లు తెగిపోయి సరఫరా నిలిచినప్పుడు తక్వణమే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి సరఫరానుపునరుద్ధరించాలని ఆదేశించారు. జిల్లాల స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలు నిర్ణీత సమయంలో భేటీ అవుతూ ఉండాలనిముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో ముందుకు సాగితే ప్రజాసమస్యలుపరిష్కారమవుతాయన్నారు. రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా, మండల స్థాయిలోనూ రెవెన్యూ, పోలీసు, వైద్యారోగ్య, విద్యుత్, పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని సీఎం అన్నారు. సమీక్షలో ఎంపీ వేంనరేందర్ రెడ్డి, డీజీపీ సి.వి.ఆనంద్, వివిధ శాఖలఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, వికాస్ రాజ్, దాన కిశోర్, టి.కె.శ్రీదేవి, ఏ.వి.రంగనాథ్, నవీన్ మిట్టల్, సురేంద్ర మోహన్, క్రిస్టినాజోంగ్తూ, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరికమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావంపై రైతులకు అవగాహన

మూడవపేజీ తరువాయి..

హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల



చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా రైతులకు వర్షాభావ పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రాజెక్టుల గేట్లు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణ రైతుల అవసరాల కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967